మన మీ.. వార్త
ప్రతి అక్షరం... ప్రజల కోసం
TGBIL/25/A0512
ఖమ్మం
భద్రాద్రి కొత్తగూడెం
బుధవారం
19 ఆగస్టు 2026
పేజీలు : 6
@mvaartanews
www.mivaartanews.com

# విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు నైపుణ్యాలపై ప్రత్యేక దృష్టి సారించాలి.





- సింగరేణి మండలం రేలకాయపల్లి గ్రామంలోని ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ స్కూల్ ను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్.

**ఖమ్మం సింగరేణి ఆగస్టు 18 మీ వార్త ప్రతినిధి:**

విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడంతో పాటు భవిష్యత్‌లో ఉన్నత విద్య, ఉపాధి అవకాశాలను సద్వినియోగం చేసుకునేందుకు అవసరమైన నైపుణ్యాలను పెంపొందించడంపై ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ సూచించారు. సింగరేణి మండలంలో పర్యటించిన జిల్లా కలెక్టర్ కారేపల్లి,రేలకాయపల్లి గ్రామంలోని ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ స్కూల్‌ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాల ప్రాంగణాన్ని పరిశీలించిన కలెక్టర్ విద్యార్థుల ప్రవేశాలు, విద్యా ఫలితాలు, వారికి అందుతున్న భోజనం, వసతులు తదితర అంశాలపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. తరగతి గదుల్లోకి వెళ్లిన కలెక్టర్ బోధనా తీరును పరిశీలించి, విద్యార్థులతో నేరుగా మాట్లాడారు. విద్యార్థులు ఏయే సబ్జెక్టుల్లో ఆసక్తి చూపుతున్నారు. వారి భవిష్యత్ లక్ష్యాలు ఏమిటి, ఉన్నత విద్యలో ఏ కోర్సులను ఎంచుకోవాలని భావిస్తున్నారు, భవిష్యత్‌లో ఏ రంగాల్లో స్థిరపడాలనుకుంటున్నారు అనే విషయాలను తెలుసుకున్నారు.పాఠశాలలోని లైబ్రరీ, మ్యూజిక్ రూమ్, ఆర్ట్స్ గ్యాలరీ, సైన్స్ ల్యాబ్ లను కలెక్టర్ పరిశీలించారు. సైన్స్ ల్యాబ్‌లో విద్యార్థులు రూపొందించిన వివిధ ఆవిష్కరణలను తిలకించి వారిని ప్రత్యేకంగా అభినందించారు. విద్యార్థుల్లో సృజనాత్మకతను, శాస్త్రీయ ఆలోచనా విధానాన్ని పెంపొందించేలా ఉపాధ్యాయులు ప్రోత్సహించాలనిసూచించారు.ప్రస్తుతం పోటీ ప్రపంచంలో కేవలం విద్యార్థతలు మాత్రమే కాకుండా కమ్యూనికేషన్ స్కిల్స్, సాంకేతిక పరిజ్ఞానం, సమస్య పరిష్కార సామర్థ్యం, నాయకత్వ లక్షణాలు వంటి నైపుణ్యాలు ఎంతో అవసరమని కలెక్టర్ పేర్కొన్నారు. విద్యార్థులకు పాఠ్యాంశాలతో పాటు కెరీర్ గైడెన్స్, ఉన్నత విద్య, పోటీ పరీక్షలు, వివిధ ఉపాధి అవకాశాలపై అవగాహన కల్పించాలని సూచించారు. అనంతరం పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, అధికారులు, విద్యాలయ కమిటీ సభ్యులతో జిల్లా కలెక్టర్ ప్రత్యేక సమావేశం నిర్వహించారు. పాఠశాల నిర్వహణ, విద్యార్థుల విద్యా ప్రగతి, మౌళిక వసతులు, సిబ్బంది, విద్యార్థులకు అందుతున్న సౌకర్యాలు తదితర అంశాలపై సమీక్షించారు.పాఠశాలలో నెలకొన్న సమస్యలను ఉపాధ్యాయులు, సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. పాఠశాలకు ఖమ్మం, చీమలపాడు ఆర్టీసీ బస్సు సౌకర్యం కల్పించాలని, నూతనంగా రోడ్డు నిర్మాణం చేపట్టాలని, పాఠశాల భవనం ప్రహరీ గోడపై సోలార్ విద్యుత్ కంచె ఏర్పాటు చేయాలని, పాఠశాల ప్రాంగణంలో అదనపు విద్యుత్ లైట్లు ఏర్పాటు చేయాలని సిబ్బంది కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు.దీనిపై స్పందించిన కలెక్టర్ సంబంధిత అంశాలపై సమగ్ర ప్రతిపాదనలు సిద్ధం చేసి తనకు సమర్పించాలని అధికారులను ఆదేశించారు. విద్యార్థుల భద్రతకు, రాకపోకలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అవసరమైన చర్యలు చేపట్టాలని సూచించారు. పాఠశాలలో విద్యార్థులకు అవసరమైన మౌళిక వసతులు, విద్యా సదుపాయాలను మరింత మెరుగుపరచాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా తరగతి గదులు, విద్యా సామగ్రి, ప్రయోగశాలలు, లైబ్రరీ, క్రీడా సదుపాయాలు, విద్యుత్, తాగునీరు తదితర వసతులను నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు. విద్యార్థుల ఆరోగ్యం, పారిశుద్ధ్యం, నాణ్యమైన ఆహారం విషయంలో ఎలాంటి నిర్లక్ష్యం ఉండకూడదని స్పష్టం చేశారు. విద్యార్థులకు అందిస్తున్న భోజనం నాణ్యతను అధికారులు, పాఠశాల సిబ్బంది ఎప్పటికప్పుడు పరిశీలించాలని ఆదేశించారు. సుమారు 9.57 ఎకరాల విస్తీర్ణంలో ఉన్న ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ స్కూల్‌లో 6వ తరగతి నుంచి 12వ తరగతి వరకు విద్యాబోధన జరుగుతుండగా, విద్యార్థులకు మెరుగైన విద్యా వాతావరణం కల్పించేందుకు ప్రభుత్వం కల్పిస్తున్న వసతులను సమర్థవంతంగా వినియోగించుకోవాలని కలెక్టర్ సూచించారు.విద్యార్థుల ప్రతిభను గుర్తించి, వారిలోని ఆసక్తి, సామర్థ్యాలకు అనుగుణంగా భవిష్యత్ లక్ష్యాలను నిర్దేశించుకునేలా ఉపాధ్యాయులు మార్గనిర్దేశం చేయాలని కలెక్టర్ దివాకర టిఎస్ అన్నారు. ప్రతి విద్యార్థి ఉన్నత లక్ష్యాన్ని నిర్దేశించుకొని దానిని సాధించే దిశగా క్రమశిక్షణతో కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సింగరేణి తహసీల్దార్ వెంకటేశ్వర్లు, పాఠశాల ప్రిన్సిపాల్, గ్రామ సర్పంచ్, సంబంధిత అధికారులు, ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యాలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## - మీ వార్త కు స్పందన.

## - పాఠశాలల వద్ద విద్యార్థుల భద్రతకు చర్యలు.

- వేగ నిరోధకాలు, జీబ్రా గీతలు, హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేస్తాం.
- అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ చావళ్ల నాగేశ్వరరావు.

**సత్తుపల్లి ఆగస్టు 18 మీ వార్త అర్ సి:**



సత్తుపల్లి పట్టణంలోని పాఠశాలల వద్ద విద్యార్థుల భద్రతకు అవసరమైన చర్యలు చేపట్టనున్నట్లు రహదారులు మరియు భవనాల శాఖ సత్తుపల్లి సహాయ కార్యనిర్వహణ ఇంజనీర్ చావళ్ల నాగేశ్వరరావు తెలిపారు. కాకర్లపల్లి రహదారి, నేతాజీ రోడ్డు రహదారుల్లో విద్యార్థుల రాకపోకలు అధికంగా ఉండటంతో వేగ నిరోధకాలు, జీబ్రా గీతలు, నెమ్మదిగా వెళ్లాలని సూచించే హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాల్సిన అంశం తమ దృష్టిలో ఉందన్నారు. విద్యార్థుల భద్రతను దృష్టిలో ఉంచుకుని ఆయా ప్రాంతాలను పరిశీలించి త్వరలోనే అవసరమైన చర్యలు చేపడతామని తెలిపారు. రహదారులపై వాహనాల వేగాన్ని నియంత్రించడంతో పాటు పాఠశాలలకు వెళ్లే విద్యార్థులు సురక్షితంగా రాకపోకలు సాగించేలా చర్యలు తీసుకుంటామనని చావళ్ల నాగేశ్వరావు తెలియజేశారు..
రహదారుల భద్రతపై వెలువడిన స్కూల్ రోడ్లో స్పీడ్ బ్రేకర్లు,జీబ్రా క్రాసింగ్ ఏర్పాటు చేయాలి అనే కథనానికి స్పందించి శాఖాధికారులు తక్షణమే స్పందించి త్వరలో ఏర్పాటు చేస్తాం అని చెప్పడం పట్ల స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు

## కలిగినంతలో ఇతరులకు సేవచేయాలి.

**సత్తుపల్లి ఆగస్టు18 వార్త అర్ సి:**



మనకు కలిగినంతలో ఇతరులకు ఏదో ఒక రూపంలో సేవ చేయడం ద్వారా జీవితానికి సార్థకత ఏర్పడుతుందని దమ్మపేట మండల అభివృద్ధి అధికారి



భీమిరెడ్డి రవీంద్రారెడ్డి అన్నారు. మంగళవారం సత్తుపల్లి మండల పరిధి లోగల గౌరిగూడెం గ్రామంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సంఘ యూనిట్ అధ్యక్షులు ఎస్.కేశవరెడ్డి ఆధ్వర్యంలో జరిగిన నేత్రవైద్య పరీక్షా శిబిరం, పేదవర్గాలకు నలభై వేల విలువగల క్యారేజీల పంపిణీ కార్యక్రమంలో రవీంద్రారెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. కేశవరెడ్డి, సత్యవతి దంపతులు తమ మనుమడు గాదె ఇషాన్ రెడ్డి జన్మదిన సందర్భంగా గ్రామ ప్రజల కొరకు నేత్ర వైద్య శిబిరం, శ్రామికులకు క్యారేజీలు వితరణ చేయడం అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో గౌరిగూడెం సర్పంచ్ తోటకూరి అనూష, శ్రీనివాసరావు, ఉపసర్పంచి పుచ్చకాయల స్వప్న నర్సారెడ్డి, గ్రామ పెద్దలు ముత్తారెడ్డి, బండి పిచ్చిరెడ్డి, ఏరువ సత్యనారాయణ రెడ్డి, దేవగిరి కేశవరెడ్డి, శరత్ మాక్స్ విజన్ నేత్ర వైద్యశాల సిబ్బంది విక్రమ్ సింగ్, భీష్మ ప్రియ, విశ్రాంత ఉద్యోగుల సంఘ నాయకులు ఏ.యస్. ప్రకాశరావు, జి.కృష్ణయ్య, బోడేపూడి బాబు, బూరుగు దాసు, సాంబశివరెడ్డి, మధుసూదన రాజు తదితరులు పాల్గొన్నారు.

# బహుజన ఐక్యం కోసం పోరాడిన మేధావి.

- పాపన్న గౌడ్ ఆశయాల సాధనకు కృషి చేస్తాం.
- గౌడ్ సంఘం అధ్యక్షులు పోలగాని.

**కారేపల్లి ఆగస్టు 18 మీ వార్త ప్రతినిధి:**



సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ ఆశయాల సాధన కోసం కృషి చేస్తామని మండల గౌడ్ సంఘం అధ్యక్షులు పోలగాని శ్రీనివాసరావు అన్నారు. సింగరేణి మండల కేంద్రంలో కీర్తిశేషులు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 376 వ జయంతి సందర్భంగా సంఘం నేతలు సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహం వద్ద మంగళవారం ఆయనకు నివాళులర్పించి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. అదేవిధంగా సర్వాయి పాపన్న గౌడ్ ఆశయాలను సాధిస్తామని మోకు దెబ్బ కారేపల్లి గౌడ సంఘం సభ్యులందరూ ప్రతిజ్ఞ చేశారు ఈ సందర్భంగా మోకు దెబ్బ మండల అధ్యక్షుడు పోల గాని శ్రీనివాస్ మాట్లాడుతూ అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం సర్దార్ పాపన్నగౌడ్ చేసిన సేవలు మరువలేనివని, తెలంగాణ వీరత్వానికి ప్రతీక అంటూ కొనియాడారు. అణగారిన వర్గాల మధ్య నుంచి ఎదిగి, వారినే తన పోరాట శక్తిగా మలుచుకుని తెలంగాణ నేలపై స్వీయ పాలనకు పునాది వేసిన అసాధారణ ప్రజా యోధు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్. అని అన్నారు. సుమారు మూడున్నర శతాబ్దాల క్రితమే సామాజిక అసమానతలు, దోపిడీ, ఆధిపత్యానికి వ్యతిరేకంగా ప్రజల ఆత్మగౌరవం కోసం పోరాడిన పాపన్న ఒక వ్యక్తి మాత్రమే కాదు ఒక చారిత్రక తిరుగుబాటు. సామాన్యుడి నుంచి నాయకుడిగా, యోధుడిగా, పాలకుడిగా ఎదిగి తన కాలంలోని అధికార వ్యవస్థను సవాలు చేసిన ప్రజా వీరుడు. అని కొనియాడారు. ప్రభుత్వం అట్టడుగు వర్గాల అభ్యున్నతికి కృషి చేస్తోందని, అన్ని కులవృత్తులను ప్రోత్సహిస్తోందని గుర్తుచేశారు. అన్ని వర్గాల అభ్యున్నతికి పాటుపడిన మహనీయుడు అన్నారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం నాయకులు చీమల దారి సత్యనారాయణ గౌడ్, డొంకల రవీందర్ గౌడ్, పెద్ద గౌడ్, తాళ్లూరు చంద్రయ్య గౌడ్, తాళ్లూరు కోటయ్య, తాళ్ల శ్రీను, పాసిని నాగేశ్వరరావు గౌడ్, కన్నె శ్రీనివాస్ గౌడ్, గాదె వినోద్ గౌడ్, బోయినపల్లి వెంకట్ గౌడ్, కొనకండ్ల అనిల్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## పైనంపల్లిలో ఘనంగా సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి వేడుకలు.

**నేలకొండపల్లి ఆగస్టు 18 మీ వార్త ఆర్ సి:**



నేలకొండపల్లి మండలం, పైనంపల్లి గ్రామంలో భారతీయ జనతా పార్టీ ఓబీసీ మోర్చా ఆధ్వర్యంలో ఈరోజు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 376వ జయంతి. సందర్భంగా వేడుకలు అత్యంత ఘనంగా నిర్వహించబడ్డాయి. మండల ఓబీసీ మోర్చా అధ్యక్షుడు పిట్టల సూరిబాబు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి, బిజెపి మండల పార్టీ అధ్యక్షులు పాగర్తి సుధాకర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు పాగర్తి సుధాకర్ మాట్లాడుతూ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ చూపిన ధైర్యసాహసాలను, ఆయన చేసిన పోరాటాలను కొనియాడారు. ప్రజల కోసం ఆయన చేసిన త్యాగాలను స్మరించుకుంటూ, ఆయన ఆశయాలను ముందుకు తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ నాయకులు, సూరేపల్లి జ్ఞానరత్నం, పురాణం దివాకర్, జెల్లా సురేష్, కొండా హర్షవర్ధన్, రావెళ్ళ మురళి, ముడు రమేష్, ఏపూరి సత్యనారాయణ, కార్యకర్తలు ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## విద్య, వైద్యం, అభివృద్ధికి కేరాఫ్ జారే ఆదినారాయణ



**చంద్రుగొండ :** అశ్వారావుపేట నియోజకవర్గంలో రూ.11.50 కోట్ల నిధులతో చేపట్టిన వివిధ అభివృద్ధి పనులకు సోమవారం ఎంపీ రఘురామిరెడ్డి, ఎమ్మెల్యే జారే ఆదినారాయణ శ్రీకారం చుట్టారు. చంద్రుగొండ మండలంలోని పలు గ్రామాల్లో అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఎంపీ రఘురామిరెడ్డి మాట్లాడుతూ.. నియోజకవర్గ అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తున్న ఎమ్మెల్యే జారే ఆదినారాయణను అభినందించారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, మంత్రులు భట్టి విక్రమార్క, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు వద్ద నుంచి నిధులు సమీకరించి నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తున్నారని కొనియాడారు. గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యతనిస్తూ సీసీ రోడ్లు, పాఠశాలలకు ప్రహరీ గోడలు, ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం వంటి పనులు చేపడుతున్నట్లు తెలిపారు. ఎంపీ నిధులను సైతం నియోజకవర్గ అభివృద్ధికి కేటాయిస్తూ, ప్రజా కార్యక్రమాల్లో పాల్గొంటున్నామని పేర్కొన్నారు.చంద్రుగొండ మండలంలో రూ.2.23 కోట్ల పనులుచంద్రుగొండ మండలంలో రూ.2 కోట్ల 23 లక్షల 50 వేల నిధులతో చేపట్టిన పలు అభివృద్ధి పనులకు ఎంపీ, ఎమ్మెల్యే ప్రజాప్రతినిధులు, అధికారులతో కలిసి ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేశారు. మండలంలోని కరిసెలబోడు గ్రామంలో ఇందిరమ్మ ఇళ్లను సందర్శించి లబ్ధిదారులతో మాట్లాడారు. వంకనంబరు గ్రామంలో సీసీ రోడ్ల నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. బాల్యతండలో పాఠశాల ప్రహరీ గోడను, రావికంపాడు, తిప్పనపల్లి గ్రామాల్లో నూతనంగా నిర్మించిన సీసీ రోడ్లను ప్రారంభించారు. మహమ్మద్‌నగర్‌లో నూతన అంగన్‌వాడీ భవనం, ప్రహరీ గోడను, వంటిగుడిసెలో ప్రజల అవసరాల కోసం ఏర్పాటు చేసిన హ్యాండ్‌పంప్‌ను ప్రారంభించారు. సీతాయిగూడెంలో మెరుగైన రవాణా సౌకర్యం కోసం బీటీ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. అదేవిధంగ కాంగ్రెస్ పార్టీ దిమ్మ వద్ద పార్టీ జెండాను ఎగరవేసి నెలలో ప్రతి చివరి శనివారం గ్రామాలలో కావలసిన మెరుగైన పది రూపాయల కోసం సమావేశాలు ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యే జారే తెలిపారు.ఈ కార్యక్రమాల్లో ఆత్మ కమిటీ చైర్మన్, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు నల్లమోతు వెంకటరమణ, అంకిరెడ్డి కృష్ణారెడ్డి, భోజ్యా నాయక్, తుమ్మ రాంబాబు, గుగులోతు బాబు, తుమ్మలపల్లి సురేష్, సర్పంచులు గుగులోతు బాబు, మాలోతు గోపాల్, కె.వి.ఆర్., ఇస్లావత్ రుక్మిణి, భూక్య సరిత, పద్మ, ధరావత్ రామారావు, బొర్రా సురేష్, నిమ్మగడ్డ శ్రీను, అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

## పోలీసుల కారులో గంజాయి అంతా అబద్ధం

**ఒంగోలు** దర్శి నియోజకవర్గ పరిధిలో పోలీసు వాహనంలో గంజాయి లభ్యమైందన్న వార్తలపై దర్శి డిఎస్పి బాలమురళీకృష్ణ స్పందించారు. అంతా అబద్ధమని అన్నారు. సంతనూతలపాడు మరియు మల్లవరం ఎస్ఐలు సాయంత్రం వేళ ప్రయాణిస్తుండగా, ధర్మవరం దాటిన తర్వాత రోడ్డు పక్కన ఒక వ్యక్తి టూ వీలర్తో అనుమానాస్పదంగా కనిపించాడు. పోలీసులను చూసి ఆ వ్యక్తి తన వద్ద ఉన్న ఒక మూటను రోడ్డుపైనే వదిలేసి ద్విచక్రవాహనంపై పరారయ్యాడు. పోలీసులు కారు దిగి చూడగా ఆ మూటలో సుమారు 2 కేజీల గంజాయి, ఒక మందు బాటిల్ ఉన్నాయి. గంజాయితో పారిపోతున్న వ్యక్తిని వెంటాడే క్రమంలో పోలీసులు తమ కారు వేగం పెంచారు. ఈ క్రమంలో ఎదురుగా వచ్చిన ఒక బైక్ను తప్పించబోయి, కారు ఒక ఆటోను బలంగా ఢీకొట్టింది. ఆటోలో ఉన్న నలుగురికి స్వల్ప గాయాలయ్యాయి. ప్రమాదం జరిగిన వెంటనే ఎస్ఐలు క్షతగాత్రుల ప్రాణరక్షణకు ప్రాధాన్యతనిచ్చారు.

## అపరమేధావి డా. గుగ్గిళ్ళ దివ్యమూర్తి అభిమానుల సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి వేడుకలు.



**నేలకొండపల్లి ఆగస్టు 18 మీ వార్త ఆర్ సి:**
నేలకొండపల్లి లో మంగళవారం అపర మేధావి డా. గుగ్గిళ్ళ దివ్యమూర్తి అభిమానుల సంఘం ఆధ్వర్యంలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 376వ పుట్టినరోజు వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి అపరమేధావి డా. గుగ్గిళ్ళ దివ్యమూర్తి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా డాక్టర్ దివ్యమూర్తి మాట్లాడుతూ సర్వాయి పాపన్న గౌడ్ గొప్పతనాన్ని తెలియజేశారు, బహుజన ధీరత్వానికి ప్రతీక పాపన్న గౌడ్ అని, పేద ప్రజల ఆకాంక్షలను నెరవేర్చిన వ్యక్తి అని, ప్రజలందరినీ సమానత్వం చేయడం కోసం పోరాటం చేసిన వ్యక్తి అని, కులమత వివక్షతలు లేకుండా అన్ని వర్గాల ప్రజలకు సమాన ప్రాతినిధ్యం కల్పిస్తూ సమ సమాజ స్థాపనకు బాటలు వేశారని ,నేటి సమాజం సర్దార్ పాపన్న గౌడ్ ఆశయాలను నెరవేర్చాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అభిమానుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సూరేపల్లి జ్ఞానరత్నం, కందర బోయిన భాను, రామకృష్ణ గౌడ్, మైసా ఉపేందర్, భారతమ్మ, నీలమ్మ, శోభ, రోహిత్, తదితరులు పాల్గొన్నారు.

## టి సి సి సదస్సుకు హాజరుకావాలని ఎమ్మెల్యేకు ఆహ్వానం.

**కారేపల్లి ఆగస్టు 18 మీ వార్త ప్రతినిధి:**



ఈనెల 22వ తేదీన ఖమ్మంలో జరుగు తెలంగాణ క్రిస్టియన్ కౌన్సిల్ సదస్సుకు హాజరు కావాలని కోరుతూ టిసిసి జాయింట్ సెక్రెటరీ తన్నీరు మధుసూదన్ రావు మండల కమిటీ సభ్యులు మంగళవారం వైరా శాసనసభ్యులు మాలోతు రాందాస్ నాయకులు మంగళవారం ఆహ్వానించారు. సింగరేణి మండల పాస్టర్ సమావేశం మంగళవారం కారేపల్లి లో నిర్వహించారు. ఈ సందర్భంగా మధుసూదన్ మాట్లాడుతూ టిసిసి స్థాపించి 12 సంవత్సరాలు 13వ సంవత్సరంలోకి ప్రవేశిస్తున్న క్రమంలో వార్షికోత్సవ సమావేశం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ సమావేశంలో వ్యవస్థాపక అధ్యక్షులు డేవిడ్ సుదర్శనం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఎస్ కిరణ్ కుమార్లు ప్రసంగిస్తారన్నారు. జిల్లాలోని ప్రజా ప్రతినిధులను ఈ సమావేశానికి ఆహ్వానించినట్లు తెలిపారు. తెలంగాణ క్రిస్టియన్ కౌన్సిల్ సదస్సు 22 ఆగస్టు ఉదయం 10 గంటలకు సిపిఎం మంచి కంటి భవనమందు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అనంతరం కమిటీ సభ్యులు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యేను కలిసి సదస్సు హాజరు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర టీసీసీ జాయింట్ సెక్రెటరీ తన్నీరు మధుసూదన్ రావు, ఖమ్మం జిల్లా యూత్ లీడర్ విలియం కేరి, ప్రేమ్ సాగర్, బెల్లం సాల్మన్ రాజ్, బాబురావు, భక్త సింగ్, జాన్సన్, బాలకిషన్, పాలరాజు, సుగుణ, ప్రసాద్, లాజరస్, కమలాకర్, బి బి బాబురావు, ఏజీ స్టీఫెన్ పాల్, మోజెస్ లివిష్టం, ఉపేందర్, అఖిల్, పేతురు, కమలాకర్ రాజు, జయరాజ్, ఆనందరావు, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ర్యాగింగ్ పై విద్యార్థి ని విద్యార్థులకు అవగాహన సదస్సు.

- ర్యాగింగ్ కు దూరంగా ఉండాలి.
- ర్యాగింగ్ పాల్పడే విద్యార్థినీ విద్యార్థులు శిక్షార్హులు.
- డిగ్రీ కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపాల్ శ్రీమతి హవిలా.

**భద్రాచలం ఆగస్టు 18 మన మీ వార్త:**



డిగ్రీ కళాశాలలో గాని ఇతర విద్యాసంస్థలలో చదువుకునే విద్యార్థిని విద్యార్థులు చదువుపై దృష్టి సారించాలే కానీ ర్యాగింగ్ వంటి పనుల వలన ఇతర విద్యార్థిని విద్యార్థుల చదువుకు ఆటంకం కలిగి వారి జీవితాన్ని పాడు చేసినట్లు అవుతుందని భద్రాచలం డిగ్రీ కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపాల్ శ్రీమతి హవీలా విద్యార్థినీ విద్యార్థులకు సూచించారు. మంగళవారం



నాడు భద్రాచలం ప్రభుత్వ డిగ్రీ కళాశాల స్వయం ప్రతిపత్తిలో యాంటీ ర్యాగింగ్ వారోత్సవాల సందర్భంగా యాంటీ ర్యాగింగ్ పై విద్యార్థినీ విద్యార్థులకు నిర్వహించిన అవగాహన సదస్సులో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కళాశాలలో యాంటీ ర్యాగింగ్ కమిటీ ఉందని ఎవరైనా విద్యార్థులు ర్యాగింగ్ కు గురి అయినట్లయితే వచ్చి కంప్లైంట్ ఇవ్వొచ్చని, యాంటీ ర్యాగింగ్ సెల్ వారు విద్యార్థులకు కౌన్సిలింగ్ నిర్వహిస్తారని అన్నారు. సీనియర్ విద్యార్థులు కళాశాలకు వచ్చే జూనియర్ విద్యార్థుల పట్ల ప్రేమానురాగాలు మమతాను బంధాలతో మమేకమై కలిసి చదువుకోవాలని అన్నారు. సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ స్వప్న మాట్లాడుతూ.. విద్యార్థులు విద్యార్థులు చదువులకే ఎక్కువ ప్రాధాన్యం ఇవ్వాలని ఇతరులను ర్యాగింగ్ చేయొద్దని అనవసరమైన విషయాలను జోక్యం చేసుకొని పోలీస్ స్టేషన్ వరకు పరిస్థితులను తెచ్చుకోవద్దని ఉద్బోధించారు. విద్యార్థినిలు ప్రతి విషయానికి భయపడద్దని కళాశాలలో ఉమెన్ ఎంపవర్మెంట్ సెల్ ఇచ్చేటువంటి సూచనలను తీసుకోవాలని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సై రాంబాబు, డాక్టర్ రాగ సుమ, డాక్టర్ నాగ సమీరా, సుధాకర్, రమేష్, పూర్ణిమ, అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

# మహనీయుల జీవితాలను స్ఫూర్తిగా తీసుకోవాలి.

- శ్రీ సర్దార్ సర్వాయి పాపన్న జయంతి వేడుకల్లో పాల్గొన్న అదనపు కలెక్టర్.





**ఖమ్మం ఆగస్టు 18 మీ వార్త ప్రతినిధి:** మహనీయుల జీవితాలను ప్రతి ఒక్కరూ స్ఫూర్తిగా తీసుకోవాలని అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి అన్నారు. మంగళవారం వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో స్థానిక లకారం ట్యాశీక్ బండ్ వద్ద నిర్వహించిన సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 376వ జయంతి వేడుకల్లో అదనపు కలెక్టర్ పాల్గొన్నారు. సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహానికి, చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, సామాజిక సమానత్వం, బడుగు బలహీన వర్గాల హక్కుల కోసం సర్దార్ సర్వాయి పాపన్న చేసిన పోరాటాన్ని స్ఫూర్తిగా తీసుకోవాలని అన్నారు. సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ అణగారిన వర్గాల హక్కుల కోసం, సామాజిక సమానత్వం కోసం ధైర్యంగా పోరాడిన మహనీయుడని అన్నారు. అన్యాయం, దోపిడీ, అసమానతలకు వ్యతిరేకంగా ఆయన సాగించిన పోరాటం నేటి తరానికి స్ఫూర్తిదాయకమని తెలిపారు. సమాజంలోని బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని అదనపు కలెక్టర్ పిలుపునిచ్చారు. సర్వాయి పాపన్న గౌడ్ ఆశయాలను స్ఫూర్తిగా తీసుకుని సమానత్వం, సామాజిక న్యాయం, ప్రజా సంక్షేమం కోసం ముందుకు సాగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా బిసి సంక్షేమ అధికారిణి జి. జ్యోతి, డాక్టర్ రాజశేఖర్ గౌడ్, జిల్లా ఎక్సైజ్ సూపరింటెండెంట్ బి. జానయ్య, నాయకులు అమరగాని వెంకన్న గౌడ్, కత్తి నెహ్రూ గౌడ్, పోలంపల్లి నాగరాజు గౌడ్, బండి నాగేశ్వరరావు గౌడ్, గజ్జెల్లి వెంకన్న, నూతి సత్యనారాయణ గౌడ్, వూడుగు శ్రీనివాస్ గౌడ్, బొలిగాని శ్రీనివాస్ గౌడ్, బిచ్చాల తిరుమలరావుగౌడ్, మారగాని సుదర్శన్ గౌడ్, బెల్లంకొండ శరత్ గౌడ్, మూడు ముంతల గంగరాజు గౌడ్, కొమిలి శ్రీనివాస్ గౌడ్, జి. శ్రీనివాసరావు, మార్కం లింగయ్య గౌడ్, దాసరి శ్రీరాములు గౌడ్, అల్లిక అంజయ్య, పగడాల నాగరాజు, గుడిద శ్రీనివాస్, వట్టికూటి ఉమాదేవి, డాక్టర్ గోంగూర వెంకటేశ్వర్లు, రుద్ర ప్రదీప్, మొక్క శేఖర్ గౌడ్, బిసి కుల సంఘ నాయకులు, వెనుకబడిన తరగతుల కార్యాలయ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పేదింటి ఆడబిడ్డల పెళ్లిళ్లపై కాంగ్రెస్ కుట్ర.






- కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ బ్రేక్ ఎందుకు.?
- మాజీ ఎమ్మెల్యే సండ్ర.

**సత్తుపల్లి ఆగస్టు 18 మీ వార్త అర్ సి:** పేదింటి ఆడబిడ్డల పెళ్లిళ్లకు అండగా నిలిచిన పథకాలను నిలిపివేసే కుట్రలను అడ్డుకుంటాం: మాజీ ఎమ్మెల్యే సండ్రవెంకటవీరయ్యసత్తుపల్లికళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకాలను యథావిధిగా కొనసాగించాలని డిమాండ్ చేస్తూ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు, సత్తుపల్లిలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య ఆధ్వర్యంలోపార్టీ శ్రేణులు భారీ నిరసన కార్యక్రమం నిర్వహించాయి. సత్తుపల్లిలోని ఆర్అండ్బీ గెస్ట్‌హౌస్ నుంచి బోసుబొమ్మ సెంటర్ వరకు భారీ ర్యాలీ నిర్వహించిన బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు అనంతరం డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ, కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకాలను యథావిధిగా కొనసాగించాలి అంటూ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పేదింటి ఆడబిడ్డలకు అండగా కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ఈ సందర్భంగా సండ్ర వెంకట వీరయ్య మాట్లాడుతూ.. తెలంగాణ ఉద్యమ సమయంలో పేద కుటుంబాల కష్టాలను గుర్తించిన అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్ ,పేదింటి ఆడబిడ్డల వివాహాలకు అండగా నిలిచేందుకు కళ్యాణలక్ష్మిషాదీ ముబారక్ పథకాలను ప్రవేశపెట్టారని తెలిపారు. తొలుత రూ.50 వేలతో ప్రారంభించిన ఈ పథకం ఆర్థిక సహాయాన్ని అనంతరం రూ.1,00,116కు పెంచి, వేలాది నిరుపేద కుటుంబాలకు అండగా నిలిచిందని గుర్తుచేశారు. ప్రస్తుతం కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకాల లబ్ధిదారులు ఆర్థిక సహాయం కోసం ఎదురుచూస్తూ ఇబ్బందులు పడుతున్నారని సండ్ర వెంకట వీరయ్య ఆవేదన వ్యక్తం చేశారు. పథకానికి సంబంధించి న్యాయపరమైన అంశాలు ఉన్నప్పటికీ, ప్రభుత్వం సకాలంలో స్పందించి పరిష్కరించే దిశగా చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు.

హామీలు అమలు చేయడంలో కాంగ్రెస్ విఫలం.
కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే కళ్యాణలక్ష్మి పథకం కింద ఆర్థిక సహాయంతో పాటు తులం బంగారం అందిస్తామని ఎన్నికల సమయంలో హామీ ఇచ్చిందని సండ్ర గుర్తుచేశారు. అధికారంలోకి వచ్చి ఇంతకాలమైనా ఆ హామీపై ప్రభుత్వం ఎందుకు స్పష్టత ఇవ్వడం లేదని ప్రశ్నించారు. ఆరు గ్యారెంటీలతో పాటు ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన అనేక హామీలను అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని ఆయన విమర్శించారు. పేదల సంక్షేమానికి సంబంధించిన పథకాలపై నిర్లక్ష్య వైఖరిని విడనాడి, అర్హులైన ప్రతి లబ్ధిదారుడికి సకాలంలో ప్రయోజనం అందించాలని డిమాండ్ చేశారు.

రైతు బీమాపై కూడా నిర్లక్ష్యంవద్దు.
మరోవైపు రైతులకు భరోసాగా నిలిచిన రైతు బీమా పథకంవిషయంలోనూ ప్రభుత్వం నిర్లక్ష్యం చేయవద్దని సండ్ర వెంకట వీరయ్య కోరారు. రైతు బీమా ప్రీమియాన్ని సకాలంలో చెల్లించి, రైతు కుటుంబాలకు భద్రత కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కేసీఆర్ ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలకు ప్రజల్లో లభించిన ఆదరణను చూసి వాటిని నిర్వీర్యం చేయాలని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రయత్నిస్తోందని సండ్ర ఆరోపించారు. పేదలు, రైతులు, మహిళలకు అండగా నిలిచే సంక్షేమ పథకాలను కొనసాగించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు.

పేదల పక్షాన బీఆర్ఎస్ నిరంతర పోరాటం.
కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకాలను వెంటనే యథావిధిగా కొనసాగించాలని అర్హులైన లబ్ధిదారులకు ఎలాంటి జాప్యం లేకుండా ఆర్థిక సహాయం అందించాలని సండ్ర వెంకట వీరయ్యడిమాండ్ చేశారు. పేదల సంక్షేమ పథకాల విషయంలో ప్రభుత్వం నిర్లక్ష్యాన్ని కొనసాగిస్తే, బీఆర్ఎస్ పార్టీ ప్రజల పక్షాన మరింత పెద్ద ఎత్తున ఉద్యమాలు చేపట్టి పోరాటం చేస్తుందనిసండ్ర వెంకట వీరయ్య స్పష్టం చేశారు.

# మంత్రి తుమ్మలపై ఆరోపణలు అర్ధరహితం.

- మచ్చలేని నాయకుడు మంత్రి తుమ్మల.
- రఘునాథపాలెం మండల కాంగ్రెస్ కమిటీ.

**రఘునాథపాలెం ఆగస్టు 18 మీ వార్త ప్రతినిధి:**
అభివృద్ధి ప్రధాత మంత్రి తుమ్మల నాగేశ్వరరావుపై మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ చేసిన ఆరోపణలు అర్ధ రహితమని రఘునాథపాలెం మండల కాంగ్రెస్ పార్టీ తరుపున తీవ్రంగా ఖండిస్తున్నట్లు నాయకులు తెలిపారు. 45 ఏళ్ల సుదీర్ఘ రాజకీయ చరిత్రలో ఎటువంటి మచ్చలేని నాయకుడు మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అని తెలిపారు. మంగళవారం మంత్రి క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ మంత్రి తుమ్మల నాగేశ్వరరావుపై ఇటీవల మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ చేసిన ఆరోపణలు అర్ధరహితమన్నారు. ఇలాంటి చౌకబారు ఆరోపణలు చేయడం సరికాదన్నారు. 42 ఏళ్ల రాజకీయ చరిత్రలో 22 ఏళ్లు మంత్రిగా తుమ్మల నాగేశ్వరరావు పనిచేశారన్నారు. తాను ఏ నియోజక వర్గంలో ప్రాతినిథ్యం వహించినా ఉమ్మడి ఖమ్మంజిల్లా అభివృద్ధి కోసం కృషి చేశారన్నారు. ఉమ్మడి ఖమ్మం జిల్లా నలువైపులా ఏ గ్రామానికి వెళ్లినా తుమ్మల నాగేశ్వరరావు చేసిన అభివృద్ధి కనపడుతుందన్నారు. ప్రజలకు మౌలిక వసతుల కల్పన ప్రధానంగా రహదారులు, తాగునీరు, విద్యుత్ సౌకర్యం,పాఠశాలలు -ఏర్పాటు చేసిన ఘనత మంత్రి తుమ్మల





నాగేశ్వరరావుదేనన్నారు. సీతారామ ప్రాజెక్టు ద్వారా ఉమ్మడి ఖమ్మం జిల్లాను -సస్యశ్యామలం చేసేందుకు కృషి చేస్తున్న అపర భగీరథుడు మంత్రి తుమ్మల అన్నారు. ఖమ్మం అర్బన్ మండల పరిధిలో ఉన్న -గిరిజన ప్రాంతమైన రఘునాథపాలెంను ప్రత్యేక మండలంగా ఏర్పాటు చేసిన ఘనత మంత్రి తుమ్మలదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన రెండేళ్లలో రూ.500 కోట్లతో మండలాన్ని అభివృద్ధి చేసినట్లు తెలిపారు. ప్రధానంగా రహదారుల అభివృద్ధితో పాటు ప్రజలకు మౌలిక వసతుల కల్పనకు కృషి చేశారన్నారు. మండలంలో సాగునీటి ఇబ్బందులను గుర్తించి మంచుకొండ -ఎత్తిపోతల పథకం ద్వారా సాగర్ నీటిని రఘునాథపాలెం చెరువులకు నింపి సస్యశ్యామలం చేశారన్నారు. బుగ్గవాగు ద్వారా సాగునీటిని అందించేందుకు చర్యలు చేపట్టారన్నారు. స్వామి నారాయణ పాఠశాల, ఇంటిగ్రేటెడ్ పాఠశాల, స్కూల్ ఆఫ్ ఎక్స్ లెన్స్ వంటి పాఠశాలలను మండలంలో ఏర్పాటు చేసి గిరిజన విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించేందుకు కృషి చేస్తున్నారన్నారు. అటువంటి నాయకునిపై విమర్శలు చేయడం తగదన్నారు. రాజకీయాల్లో సద్ విమర్శలు ఉండాలి కానీ -వ్యక్తిగత విమర్శలు చేయడం తగదన్నారు. ఇప్పటికైనా చేసిన అభివృద్ధిని చూసి మాట్లాడాలని తెలిపారు. మరల రాబోయేది కాంగ్రెస్ ప్రభుత్వమేనన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎంసి ఛైర్మన్ యరగర్ల హన్మంతరావు, మండల కాంగ్రెస్ అధ్యక్షులు కేలోత్ దేవసింగ్, ఆత్మ ఛైర్మన్ దిరిశాల చిన్నవెంకటేశ్వర్లు, సొసైటీ ఛైర్మన్ తాతా రఘురాం ఖమ్మం జిల్లా యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు బానోతు కోటేశ్ నాయక్ , కొంటెముక్కుల నాగేశ్వరరావు, బానోతు లాల్ సింగ్ రామ్మూర్తి, కిలారు వెంకటరమణ, వెంకటనారాయణ మండలంలోని సర్పంచులు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# నాణ్యమైన విద్యతో పాటు నైపుణ్యాలపై ప్రత్యేక దృష్టి సారించాలి.

- కెరీర్ గైడెన్స్, ఉన్నత విద్యపై విద్యార్థులకు అవగాహన కల్పించాలి.
- నైపుణ్యాలను అభివృద్ధి చేసుకునేలా ప్రోత్సహించాలి.
- ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ స్కూల్ఆకస్మికంగా తనిఖీ జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్.

**కారేపల్లి ఆగస్టు 18 మీ వార్త ప్రతినిధి:**

విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడంతో పాటు భవిష్యత్‌లో ఉన్నత విద్య, ఉపాధి అవకాశాలను సద్వినియోగం చేసుకునేందుకు అవసరమైన నైపుణ్యాలను పెంపొందించడంపై ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ సూచించారు. సింగరేణి మండల పరిధిలో గల రేలకాయలపల్లి గ్రామంలోని ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ స్కూలు మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాల పరిసరాలను పరిశీలించిన కలెక్టర్ ఈ విద్యా సంవత్సరంలో జరిగిన ప్రవేశాలు పిల్లలకందుతున్న భోజన వసతులు తదితర అంశాలపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. తరగతి గదుల్లో ఉపాధ్యాయుల బోధిస్తున్న తీరును పరిశీలించి నేరుగా విద్యార్థులతో మాట్లాడి ఏ సబ్జెక్టులపై ఆసక్తి ఉందో తెలుసుకోవడంతోపాటు ఉన్నత విద్యలో ఏ కోర్సులు ఎంపిక చేసుకోవాలని భావించడంతోపాటు భవిష్యత్తులో ఏ రంగాల్లో స్థిరపడాలనుకుంటున్నారు అనే విషయాలను విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. పాఠశాలలోని లైబ్రరీ, మ్యూజిక్ రూమ్, ఆర్ట్స్ గ్యాలరీ, సైన్స్ ల్యాబ్ లను కలెక్టర్ పరిశీలించారు. సైన్స్ ల్యాబ్‌లో విద్యార్థులు రూపొందించిన వివిధ ఆవిష్కరణలను తిలకించి వారిని ప్రత్యేకంగా అభినందించారు. విద్యార్థుల్లో సృజనాత్మకతను, శాస్త్రీయ ఆలోచనా విధానాన్ని పెంపొందించేలా ఉపాధ్యాయులు ప్రోత్సహించాలని సూచించారు.ప్రస్తుతం పోటీ ప్రపంచంలో కేవలం విద్యార్హతలు మాత్రమే కాకుండా కమ్యూనికేషన్ స్కిల్స్, సాంకేతిక పరిజ్ఞానం, సమస్య పరిష్కార సామర్థ్యం, నాయకత్వ లక్షణాలు వంటి నైపుణ్యాలు ఎంతో అవసరమని కలెక్టర్ పేర్కొన్నారు. విద్యార్థులకు పాఠ్యాంశాలతో పాటు కెరీర్ గైడెన్స్, ఉన్నత విద్య, పోటీ పరీక్షలు, వివిధ ఉపాధి అవకాశాలపై అవగాహన కల్పించాలని సూచించారు. విద్యాధికారులు, ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులతో ప్రత్యేక సమావేశం అనంతరం పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, అధికారులు, విద్యాలయ కమిటీ సభ్యులతో జిల్లా కలెక్టర్ ప్రత్యేక సమావేశం నిర్వహించారు. పాఠశాల నిర్వహణ, విద్యార్థుల విద్యా ప్రగతి, మౌలిక వసతులు, సిబ్బంది, విద్యార్థులకు అందుతున్న సౌకర్యాలు తదితర అంశాలపై సమీక్షించారు.పాఠశాలలో నెలకొన్న సమస్యలను ఉపాధ్యాయులు, సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. పాఠశాలకు ఖమ్మం-- చీమలపాడు ఆర్టీసీ బస్సు సౌకర్యం కల్పించాలని, నూతనంగా రోడ్డు నిర్మాణం చేపట్టాలని, పాఠశాల భవనం ప్రహరీ గోడపై సోలార్ విద్యుత్ కంచె ఏర్పాటు చేయాలని, పాఠశాల ప్రాంగణంలో అదనపు విద్యుత్ లైట్లు ఏర్పాటు చేయాలని సిబ్బంది కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు.దీనిపై స్పందించిన కలెక్టర్ సంబంధిత అంశాలపై సమగ్ర ప్రతిపాదనలు సిద్ధం చేసి తనకు సమర్పించాలని అధికారులను ఆదేశించారు. విద్యార్థుల భద్రతకు, రాకపోకలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అవసరమైన చర్యలు చేపట్టాలని సూచించారు. మౌళిక వసతుల అభివృద్ధికి చర్యలు పాఠశాలలో విద్యార్థులకు అవసరమైన మౌళిక వసతులు, విద్యా సదుపాయాలను మరింత మెరుగుపరచాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా తరగతి గదులు, విద్యా సామగ్రి, ప్రయోగశాలలు, లైబ్రరీ, క్రీడా సదుపాయాలు, విద్యుత్, తాగునీరు తదితర వసతులను నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు. విద్యార్థుల ఆరోగ్యం, పారిశుద్ధ్యం, నాణ్యమైన ఆహారం విషయంలో ఎలాంటి నిర్లక్ష్యం ఉండకూడదని స్పష్టం చేశారు. విద్యార్థులకు అందిస్తున్న భోజనం నాణ్యతను అధికారులు, పాఠశాల సిబ్బంది ఎప్పటికప్పుడు పరిశీలించాలని ఆదేశించారు. సుమారు 9.57 ఎకరాల విస్తీర్ణంలో ఉన్న ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ స్కూల్‌లో 6వ తరగతి నుంచి 12వ తరగతి వరకు విద్యాబోధన జరుగుతుండగా, విద్యార్థులకు మెరుగైన విద్యా వాతావరణం కల్పించేందుకు ప్రభుత్వం కల్పిస్తున్న వసతులను



సమర్థవంతంగా వినియోగించుకోవాలని కలెక్టర్ సూచించారు.విద్యార్థుల ప్రతిభను గుర్తించి, వారిలోని ఆసక్తి, సామర్థ్యాలకు అనుగుణంగా భవిష్యత్ లక్ష్యాలను నిర్దేశించుకునేలా ఉపాధ్యాయులు మార్గనిర్దేశం చేయాలని కలెక్టర్ దివాకర టీఎస్ అన్నారు. ప్రతి విద్యార్థి ఉన్నత లక్ష్యాన్ని నిర్దేశించుకొని దానిని సాధించే దిశగా క్రమశిక్షణతో కృషి చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో సింగరేణి తహసీల్దార్ వెంకటేశ్వర్లు, పాఠశాల ప్రిన్సిపాల్, గ్రామ సర్పంచ్, సంబంధిత అధికారులు, ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యాలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# గౌతమ్‌పూర్‌లో బి ఎల్ ఓ లకు ఘన సన్మానం.





- పద్మ, ఈశ్వరి, శివలీల, మస్తాన్ లకు సన్మానం.
- ప్రజాస్వామ్య పరిరక్షణలో నమోదు అధికారుల సేవలు అభినందనీయం.
- ఓటర్ల సవరణ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన సిబ్బందికి ప్రత్యేక గౌరవం.
- గౌతమ్‌పూర్‌లో ఓటు హక్కు నమోదు అధికారులకు ఘన సన్మానం.

**చుంచుపల్లి ఆగస్ట్ 18 మన మీ వార్త:**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చుంచుపల్లి మండలం గౌతమ్‌పూర్ గ్రామపంచాయతీ ప్రాంగణంలో ఓటు హక్కు నమోదు అధికారులను (బి.ఎల్.ఓలను) ప్రజాప్రతినిధులు ఘనంగా సత్కరించారు. ఎన్నికల సంఘం చేపట్టిన ఓటర్ల ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమాన్ని నిర్దేశిత గడువులోగా, ఎంతో బాధ్యతాయుతంగా పూర్తి చేసినందుకుగాను ఈ ఆత్మీయ సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గౌతమ్‌పూర్ సర్పంచ్ సపావత్ కళ్యాణి, ఉప సర్పంచ్ గంగారం, పంచాయతీ కార్యదర్శి షర్మిలలు ఓటు హక్కు నమోదు అధికారులకు పూలమాలలు వేసి, శాలువాలతో ఘనంగా సన్మానించారు. అనంతరం సర్పంచ్, ఉప సర్పంచ్, కార్యదర్శులను నమోదు అధికారులు, వార్డు సభ్యులు, పంచాయతీ సిబ్బంది గ్రామ ప్రజలు కలిసి గౌరవించారు.అర్హులందరికీ ఓటు హక్కు కల్పన ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ ఇతర ప్రజాప్రతినిధులు మాట్లాడుతూ ప్రతి పోలింగ్ కేంద్రం పరిధిలో నమోదు అధికారులు, ప్రతినిధులు ప్రతి ఓటును ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకుని నిరంతరం శ్రమించారని కొనియాడారు. ఉన్నతాధికారుల మార్గదర్శకత్వంలో అర్హులైన పౌరుల ఓట్లు తొలగిపోకుండా అప్రమత్తంగా వ్యవహరించి ఈ సవరణ ప్రక్రియను జయప్రదం చేశారని ప్రశంసించారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ సపావత్ కళ్యాణి, ఉప సర్పంచ్ గంగారం, కార్యదర్శి షర్మిలతో పాటు నమోదు అధికారులు బి ఎల్ ఓ లు పద్మ, ఈశ్వరి, శివలీల, మస్తాన్; వార్డు సభ్యులు ఎర్ర ప్రియాంక, శిల్ప, కేత రాధ, ఈశ్లవత్ కాంతమ్మ, సపావత్ సురేష్; గ్రామ పెద్దలు సొప్పరి క్రాంతి, ఆరోగ్య కార్యకర్తలు, పంచాయతీ సిబ్బంది గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రగతి మైదానం అభివృద్ధికి చర్యలు తీసుకోవాలి.

- కొత్తగూడెం మున్సిపాలిటీ పరిధిలోని నిరుద్యోగ యువత తరఫున మున్సిపల్ కమిషనర్‌కు వినతిపత్రం సమర్పించారు.

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఆగస్టు 18 మన మీ వార్త:**

తెలంగాణ పోలీస్ రిక్రూట్‌మెంట్, ఎస్ఎస్‌సీ జీడీ, అగ్నివీర్, సీఆర్‌పీఎఫ్, బీఎస్ఎఫ్, సీఐఎస్ఎఫ్, ఐటీబీపీ, ఎస్ఎస్‌బీ, అస్సాం రైఫిల్స్ తదితర యూనిఫాం సర్వీసుల ఉద్యోగాలకు సిద్ధమవుతున్న వందలాది మంది అభ్యర్థులకు ప్రగతి మైదానం ప్రధాన శిక్షణా వేదికగా ఉందని పేర్కొన్నారు. మైదానంలోని 400 మీటర్ల రన్నింగ్ ట్రాక్, 1,600 మీటర్ల ప్రాక్టీస్ ట్రాక్, లాంగ్‌జంప్, షాట్‌పుట్ ప్రాంతాలు పూర్తిగా దెబ్బతిని వినియోగానికి అనువుగా లేకుండా పోయాయని తెలిపారు. సమస్యలను పలుమార్లు అధికారుల దృష్టికి తీసుకెళ్లినా శాశ్వత పరిష్కారం లభించలేదని పేర్కొన్నారు. భారీ వాహనాలు మైదానంలోకి తరచూ ప్రవేశించడం వల్ల ట్రాక్ మరింత దెబ్బతింటోందని, మద్యం సీసాలు, పగిలిన గాజు ముక్కలు, ప్లాస్టిక్ వ్యర్థాలు తదితర చెత్తను మైదానంలో పడేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పొదలు పెరిగిపోవడంతోపాటు చెత్త పేరుకుపోవడంతో అపరిశుభ్ర వాతావరణం నెలకొందని, పాములు, ఇతర విషపూరిత జీవుల సంచారం పెరిగి అభ్యర్థుల భద్రతకు ముప్పుగా మారిందని తెలిపారు.






దెబ్బతిన్న ట్రాక్, ప్రమాదకర పరిస్థితుల కారణంగా ఇప్పటికే పలువురు అభ్యర్థులు శిక్షణ సమయంలో గాయపడ్డారని, దీంతో వారి ఉద్యోగ సాధనకు ఆటంకం కలుగుతోందని పేర్కొన్నారు.

కొత్తగూడెం పరిసర ప్రాంతాల్లోని నిరుద్యోగ యువతకు అందుబాటులో ఉన్న ఏకైక చవకైన శిక్షణా మైదానం ప్రగతి మైదానమేనని, దీనిని ప్రమాణాలకు అనుగుణంగా అభివృద్ధి చేయడం కేవలం మౌలిక వసతుల కల్పన మాత్రమే కాకుండా ప్రభుత్వ ఉద్యోగాల కోసం సిద్ధమవుతున్న యువత భవిష్యత్తులో పెట్టుబడి అని వారు పేర్కొన్నారు.

**తమ డిమాండ్లు:**

- 400 మీటర్ల, 1,600 మీటర్ల రన్నింగ్ ట్రాక్‌లను పునరుద్ధరించి అభివృద్ధి చేయాలి.
- ప్రమాణాలకు అనుగుణంగా లాంగ్‌జంప్, షాట్‌పుట్ సౌకర్యాలను ఏర్పాటు చేయాలి.
- చెత్త, మద్యం సీసాలు, పగిలిన గాజు ముక్కలు, పొదలు తదితర ప్రమాదకర వ్యర్థాలను పూర్తిగా తొలగించి పరిశుభ్రతను పాటించాలి.
- భారీ వాహనాలు మైదానంలోకి ప్రవేశించకుండా శాశ్వత అడ్డుకట్టలు లేదా ఫెన్సింగ్ ఏర్పాటు చేయాలి.

మైదానానికి నిరంతర నిర్వహణ, పారిశుద్ధ్యం, భద్రత కల్పించాలి. ఈ సమస్యను అత్యవసర ప్రజా సమస్యగా పరిగణించి తక్షణమే చర్యలు తీసుకోవాలని నిరుద్యోగ యువత ప్రతినిధులు మున్సిపల్ కమిషనర్‌ను కోరారు. అధికారులు సత్వరమే స్పందిస్తే వందలాది మంది యువతకు ప్రయోజనం చేకూరడంతోపాటు శిక్షణ సమయంలో జరుగుతున్న ప్రమాదాలను నివారించవచ్చని తెలిపారు.

## ఎఫ్ ఎల్ ఎన్ తో శ్వాస పీల్చాలి.. ఎఫ్ ఎల్ ఎన్ తో శ్వాస వదలాలి.

- భద్రాచలం ఎంఈఓ బెక్కంటి శ్రీనివాసరావు.





**భద్రాచలం ఆగస్టు 18 మన మీ వార్త:** ప్రాథమిక స్థాయిలో ఉపాధ్యాయులందరూ బోధనలో విద్యార్థి కేంద్రంగా చేసుకొని ఎఫ్.ఎల్.ఎన్ తో శ్వాస పీల్చు పీల్చుకొని ఎఫ్. ఎల్.ఏం తో శ్వాస విడిచే అంత ప్రాముఖ్యతలి తో ప్రాథమిక విద్యా బోధన ఉండాలని మండల విద్యాశాఖ అధికారి బెక్కంటి శ్రీనివాసరావు ఉపాధ్యాయులకు పిలుపునిచ్చారు. మంగళవారం భద్రాచలం మండల రిసోర్స్ కేంద్రం లో మండల విద్యాశాఖ అధికారి అధ్యక్షతన ఉన్నత, ప్రాథమికోన్నత, ప్రాథమిక, కేజీబీవీ, ఎయిడెడ్ ప్రధానోపాధ్యాయుల సమావేశం జరిగింది. ఈ సమావేశంలో మండల విద్యాశాఖ అధికారి పాఠశాల స్థాయిలో గుణాత్మకమైన విద్య సాధించడానికి తరగతి గదిలో అభ్యసనా సామర్థ్యాలను విద్యార్థి కేంద్రంగా చేసుకొని ఎలా సాధించాలో సుమారు రెండు గంటల పాటు ప్రధానోపాధ్యాయులు అందరికీ శిక్షణ నిర్వహించారు. బుధవారం, గురువారం మండలం లోని కాంప్లెక్స్ స్థాయిలో నిర్వహించే కాంప్లెక్స్ సమావేశాలలో తీసుకోవాల్సిన, పాటించాల్సిన, బోధించాల్సిన పలు అంశాలపై కాంప్లెక్స్ హెడ్మాస్టర్లకు సూచనలు చేశారు. ఈ నేపథ్యంలో ఈ ఏడాది మండల స్థాయిలో ప్రభుత్వ పాఠశాలలో నమోదు అత్యధికంగా సాధించిన జాన్సన్ (గవర్నమెంట్ హై స్కూల్ ), టి. రమా (జిల్లా పరిషత్ బాలిక ఉన్నత పాఠశాల), రాజా శ్రీనివాస్ (మండల ప్రాథమికోన్నత పాఠశాల జగదీష్ కాలనీ), పాపయ్య (ప్రాథమిక పాఠశాల తాత గుడి సెంటర్) ప్రధానోపాధ్యాయులకు ఘన సన్మానాన్ని నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో సి ఆర్ పి లు గోపి, ఆర్ కె, సిసి బేబీ, ఐ ఈ ఆర్ పి ఎస్. పద్మ ఏ పి ఎం తదితరులు పాల్గొన్నారు.

## పేదలకు న్యాయం జరగాలంటే ఇందిరమ్మ ఇళ్ల కమిటీ రద్దు చేయాలి.

- ఇందిరమ్మ ఇళ్లు కమిటీ వద్దు- పాలకవర్గం ముద్దు.
- టిడబ్ల్యూయంఎఫ్ జిల్లా ఇన్చార్జ్ గుండా ఉపేందర్ రెడ్డి.



**కూసుమంచి ఆగస్టు 18 మీ వార్త ఆర్.సి:**

కూసుమంచి మండల కేంద్రంలో టిడబ్ల్యూయంఎఫ్ మండల ఇన్చార్జి కర్ల రామారావు అధ్యక్షతన సమావేశం నిర్వహించడం జరిగినది. ముఖ్యంగా ఈ సమావేశంలో ఇందిరమ్మ ఇళ్ల కమిటీల గురించి వార్డు సభ్యులు చర్చించడం జరిగినది. ఈ సందర్భంగా తెలంగాణ వార్డు మెంబర్స్ ఫోరం (టీ డబ్ల్యు యం ఎఫ్) జిల్లా ఇన్చార్జి గుండా ఉపేందర్ రెడ్డి మాట్లాడుతూ గతంలో స్థానిక ఎన్నికలు జరగకపోవడం వలన స్థానిక ప్రజా ప్రతినిధులు లేకపోవడం వలన ప్రభుత్వం జీవో నెంబర్ 33 ద్వారా ఇందిరమ్మ ఇళ్లు కమిటీ తీసుక వచ్చింది. ఆ కమిటీలో మెజార్టీ సభ్యులు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ఉండటం వలన అర్హులైన పేదలకు ఇందిరమ్మ ఇళ్ల ఎంపికలో ఎటువంటి న్యాయం జరగలేదు. ఇప్పుడు ప్రజాస్వామ్య బద్దంగా ఎన్నికైన ప్రతి గ్రామంలో వార్డు సభ్యులు ఉన్నందున గత జీవో నెంబర్ 33 రద్దుచేసి స్థానిక ప్రజా ప్రతినిధులు అయినా వార్డు సభ్యులకు ఇందిరమ్మ ఇల్లు ఎంపిక బాధ్యత ఇవ్వవలసిందిగా కోరుచున్నాము. వార్డు సభ్యులకు మాత్రమే తమ వార్డులో పేదలను గుర్తించటం జరుగుతుంది. అర్హులు ఐన పేదలకు న్యాయం జరగాలంటే కేవలం అది వార్డు సభ్యుల ద్వారా మాత్రమే జరుగుతుంది. జీవో నెంబర్ 33 ద్వారా ఇందిరమ్మ ఇళ్లు ఎంపిక జరిగితే అర్హులైన పేదలకు అన్యాయం జరిగే అవకాశం ఉన్నది. కావున ఇప్పటికైనా స్థానికంగా ప్రతి గ్రామ పంచాయతీ పరిధిలో ఎన్నికైన వార్డు సభ్యులను గౌరవించి వారికి ఇందిరమ్మ ఇళ్లు కమిటీలో సభ్యులుగా చేర్చవలసిందిగా కోరుచున్నాము, లేని యెడల ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికైన వార్డు సభ్యులు అందరూ కలిసి కమిటీ రద్దు అయ్యేంతవరకు పోరాడుతామని, తమ న్యాయపరమైన హక్కులను సాధించుకుంటామని తెలియజేస్తున్నాము. సమావేశంలో వార్డు సభ్యులు చెరుకుపల్లి వీరయ్య, ఐతగాని నవీన్, అర్వపల్లి ఉపేందర్ గౌడ్, మంద నవ్య చంద్రశేఖర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## భూగర్భ జలాలు పెంపుదలకు పంట కుంటలు దోహదం

- ఎంపీడీవో సోంలాల్, ఎంపీవో శాస్త్రి



**కామేపల్లి ఆగస్టు 18 మీ వార్త ప్రతినిధి:** పంట కుంటల నిర్మాణం నీటి నిల్వ, భూగర్భ జలాల పెంపుదలకు ఎంతగానో దోహదపడతాయని ఎంపీడీవో ధరావత్ సోంలాల్, ఎంపీఓ వివిఎస్ శాస్త్రి, సర్పంచ్ దీను అన్నారు.కామేపల్లి మండలం జగన్నాథ్ తండాలో పంట కుంట (ఫారం ఫండ్) పనులను మంగళవారం ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడారు. మండలంలో పంట కుంటల నిర్మాణం అన్ని పంచాయతీలలో చేపట్టనున్నట్టు తెలిపారు. ప్రస్తుతం ఆయా పనులు చురుకుగా సాగుతున్నట్టు వివరించారు. రైతులు పంట కుంటల నిర్మాణం చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏపీవో అద్దంకి శ్రీ రాణి, ఈసీ దామాల వెంకటేశ్వర్లు, ఈజీఎస్ టెక్నికల్ అసిస్టెంట్ కుమార్, పంచాయతీ కార్యదర్శి, సీనియర్ మేటు శ్రీను, రైతు బానోతు సీతారాములు తదితరులు పాల్గొన్నారు.

## పంచాయితీ వర్కర్ల సమస్యలను సత్వరమే పరిష్కరించండి. -సిఐటియు డిమాండ్.



**కామేపల్లి ఆగస్టు 18 మీ వార్త ప్రతినిధి:** గ్రామ పంచాయతీ వర్కర్ల సమస్యలను సత్వరమే పరిష్కరించాలని కోరుతూ ఈనెల 18,19 తేదీలలో నిర్వహించనున్న నిరహార దీక్ష కార్యక్రమాల్లో భాగంగా కామేపల్లి ఎంపీడీవో ధరావత్ సోంలాల్ కు మంగళవారం వర్కర్లు సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా సిఐటియు మండల కన్వీనర్ బాదావత్ శ్రీను, గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ మండల కార్యదర్శి నరాటి నాగేశ్వరావు మాట్లాడుతూ.. గ్రామ పంచాయితీ వర్కర్లపై పెరుగుతున్న ఒత్తిడి లను తగ్గించాలని, వర్కర్లకు కనీస వేతనం 26 వేల రూపాయ లు ఇవ్వాలని, మరణించిన వారికి అంత్యక్రియల నిమిత్తం రూ.30,000 ఇవ్వాలని డిమాండ్ చేశారు. వర్కర్లకు ఇందిరమ్మ ఇల్లు ఇవ్వాలని కోరారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ వర్కర్ల సంఘం నాయకులు మేకల మల్లికార్జున రావు, శీలపాక శేషయ్య, రాంబాబు, రాము, అనంత రాములు, గోపాల్, లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

## దేవాలయ భూముల ఆక్రమణ పై విచారణ.



**నేలకొండపల్లి ఆగస్టు 18 మీ వార్త ఆర్ సి:** నేలకొండపల్లి మండలం లోని రాజేశ్వరపురం లోని దేవాలయం భూములను ఆక్రమణ పై మంగళవారం దేవాదాయ శాఖాధికారి విచారణ నిర్వహించారు. ప్రజావాణి లో ఫిర్యాదు మేరకు స్పందించిన దేవాదాయ శాఖ కార్యనిర్వహాకాధికారి కె.శ్రీకాంత్ విచారణ చేపట్టారు. మంగళవారం గ్రామంలో దేవాలయంలో తోలుత ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం గ్రామంలోని పంచాయతీ పాలకవర్గ సభ్యులను,గ్రామ పెద్దలను వివరాలు అడిగి తెలుసుకున్నారు.శ్రీ రాజగోపాలస్వామి, మరియు శ్రీ రాజరాజేశ్వరీ దేవాలయం కు చెందిన మొత్తం 42.18 ఎకరాలు భూమి ఉంది. దీనిని పలువురు ఆక్రమించుకున్నారని స్థానికులు ఆరోపించారు.చాలా కాలం నుంచి ఆ భూములకు వేలం పాట నిర్వహించటం లేదని తెలిపారు. అదే విధంగా అసలు దేవాలయం కు చెందిన భూములు ఎంత వరకు ఉన్నాయో హద్దులు లేకుండా చేశారని పేర్కోన్నారు. కౌలు రైతులను కౌలు ఎంత చెల్లిస్తున్నారు.ఎవరికి ఇస్తున్నారు,అనే విషయాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం దేవాలయ భూములను పరిశీలించారు.వెంటనే దేవాలయం భూముల హద్దుల ను నిర్ణయించేందుకు సర్వే చేయించాలని తహశీల్దార్ కు కోరనున్నట్లు తెలిపారు. సమగ్ర విచారణ ను దేవాదాయ శాఖ ఉన్నతాధికారులకు నివేదిక ను అందించనున్నట్లు ఈవో పేర్కోన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ దండా రంగయ్య, ఎన్.మల్లయ్య, అడపాల రమేష్, రాసాల కనకయ్య తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి పర్యటన ను విజయవంతం చేయండి.



**నేలకొండపల్లి ఆగస్టు 18 మీ వార్త ఆర్ సి:** నేలకొండపల్లి మండలం హలో గ్రామాలలో రాష్ట్ర రెవిన్యూ,గృహా నిర్మాణ సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి బుధవారం నేలకొండపల్లి మండలంలో జరిగే పర్యటన ను విజయవంతం చేయాలని మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కొడాలి గోవిందరావు పిలుపునిచ్చారు. మంగళవారం ఒక ప్రకటన ను విడుదల చేశారు. మండలం లోని చెరువుమాధారం లో సోలార్ వినియోగం పై అవగాహన సదస్సు ను నిర్వహిస్తారని పేర్కొన్నారు. బుద్దారం, కొంగర గ్రామంలో పీఆర్ రోడ్డు నిర్మాణం కు శంఖుస్థాపన చేస్తారని తెలిపారు. నేలకొండపల్లిలో ఇటీవల మరణించిన పలు కుటుంబాలను పరామర్శిస్తారని పేర్కొన్నారు. బోదులబండ లో వివాహా వేడుకలలో, చెన్నారం లో గృహ ప్రవేశం వేడుకలలో పాల్గొంటారని తెలిపారు. సుర్దేపల్లి, ఆచార్లగూడెం పలువురు ను పరామర్శించనున్నట్లు తెలిపారు. కావునా పర్యటన ను జయప్రదం చేయాలని కోరారు.

## లావుడ్యా రవికుమార్ మృతి పట్ల కాంగ్రెస్ నాయకుల సంతాపం.

**కామేపల్లి ఆగస్టు 18 మీ వార్త ప్రతినిధి:**



కామేపల్లి మండలం గోవింద్రాల గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ క్రియాశీల కార్యకర్త లావుడ్యా రవికుమార్ మృతి చెందటం పార్టీకి తీరని లోటని కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు. రవికుమార్ మృతి చెందిన విషయం తెలుసుకున్న పలువురు కాంగ్రెస్ నాయకులు ప్రభుత్వ ఆసుపత్రికి చేరుకుని ఆయన భౌతికకాయాన్ని సందర్శించి నివాళులర్పించారు. అనంతరం మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించి, వారికి తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.పార్టీ కోసం నిరంతరం శ్రమించిన కార్యకర్తను కోల్పోవడం బాధాకరమని, వారి కుటుంబానికి పార్టీ అన్ని విధాలా అండగా ఉంటుందని నాయకులు భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కామేపల్లి సొసైటీ అధ్యక్షులు పుచ్చకాయల వీరభద్రం, మండల కాంగ్రెస్ అధ్యక్షులు గుజ్జర్లపూడి రాంబాబు, జిల్లా కాంగ్రెస్ కార్యదర్శి పత్తే మహమ్మద్, కొండాయిగూడెం సొసైటీ అధ్యక్షులు ధనియాకుల హనుమంతరావు, గోవింద్రాల ఉపసర్పంచ్ ఆలోత్ తారా శివ, మూడు మంగీలాల్, లావుడ్యా వినోద్, హట్కర్ బద్రు తదితర కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# పెండింగ్ స్కాలర్షిప్స్ ఫీజు రియంబర్స్మెంట్ సాధనకై కదం తొక్కిన విద్యార్థి లోకం.







- స్కాలర్షిప్స్ ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేయని పక్షంలో ఉద్యమాలను ఉధృతం చేస్తాం.
- ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి బయ్య అభిమన్యు.
- భద్రాచలం సబ్ కలెక్టరేట్ ముందు విద్యార్థులతో మహా ధర్నా
- ఏ ఓ భగవాన్ రెడ్డి గారికి వినతి పత్రం అందజేత.

**భద్రాచలం ఆగస్టు 18 మన మీ వార్త:**

భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) భద్రాచలం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్రంలో పెండింగ్‌లో ఉన్న స్కాలర్షిప్స్ ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేయాలని భద్రాచలం పట్టణ కార్యదర్శి కొప్పుల రవీందర్ అధ్యక్షతన సబ్ కలెక్టరేట్ ధర్నా విద్యార్థులతో మంగళవారం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి బయ్య అభిమన్యు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ?10,814 కోట్ల స్కాలర్‌షిప్స్, ఫీజు రీయింబర్స్‌మెంట్స్‌ను తక్షణమే విడుదల చేయాలని, ఫీజులు చెల్లించలేదనే పేరుతో విద్యార్థుల సర్టిఫికెట్లను కళాశాలల్లోనే నిలిపివేసి తీవ్రంగా వేధిస్తున్న ప్రైవేట్ విద్యాసంస్థలపై ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పెండింగ్‌లో ఉన్న స్కాలర్‌షిప్స్, ఫీజు రీయింబర్స్‌మెంట్స్‌ను విడుదల చేస్తామని హామీ ఇచ్చినప్పటికీ, ఇప్పటికీ విద్యార్థులకు పూర్తిస్థాయిలో నిధులు అందలేదని విమర్శించారు. ప్రభుత్వం నిధులు విడుదల చేయకపోవడంతో ఆ భారాన్ని విద్యార్థులు, వారి తల్లిదండ్రులపై మోపడం అన్యాయమన్నారు.
ఫీజు రీయింబర్స్‌మెంట్ ప్రభుత్వం చెల్లించాల్సిన నిధులు కాగా, వాటిని విద్యార్థుల నుంచి బలవంతంగా వసూలు చేయడం సరికాదన్నారు. ఫీజులు చెల్లించలేదనే కారణంతో విద్యార్థుల ఒరిజినల్ సర్టిఫికెట్లు,మెమోలు, ఇతర విద్యా పత్రాలను కళాశాలలు తమ వద్ద ఉంచుకుని విద్యార్థులను, తల్లిదండ్రులను వేధిస్తున్న ఘటనలు రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్నాయని తెలిపారు. ప్రభుత్వం తక్షణమే జోక్యం చేసుకుని విద్యార్థుల సర్టిఫికెట్లను ఎలాంటి షరతులు లేకుండా అందించేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. విద్యార్థుల సర్టిఫికెట్లను నిలిపివేసే విద్యాసంస్థలపై కఠినమైన చర్యలు తీసుకోవడంతో పాటు, విద్యార్థుల నుంచి అక్రమంగా వసూలు చేసిన మొత్తాలను తిరిగి చెల్లించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రభుత్వం స్కాలర్‌షిప్స్, ఫీజు రీయింబర్స్‌మెంట్స్‌ను సకాలంలో విడుదల చేయకపోవడం వల్ల వేలాది మంది విద్యార్థులు తమ చదువులను కొనసాగించలేని పరిస్థితి ఏర్పడుతోందన్నారు. ముఖ్యంగా పేద, మధ్యతరగతి కుటుంబాలకు చెందిన విద్యార్థులు ఆర్థిక ఇబ్బందులతో చదువులకు దూరమయ్యే ప్రమాదం ఉందన్నారు. ప్రభుత్వం విద్యార్థుల చదువును బాధ్యతగా చూడాలి తప్ప, ప్రైవేట్ కళాశాలల ఆర్థిక ప్రయోజనాలకు విద్యార్థులను బలిచేయకూడదని అన్నారు. పెండింగ్ నిధులను విడుదల చేయకుండా విద్యార్థులను ఇబ్బందులకు గురిచేయడం రాష్ట్ర ప్రభుత్వ విద్యా విధాన వైఫల్యానికి నిదర్శనమన్నారు. రాష్ట్రంలో ఉన్నత విద్యను పేద విద్యార్థులకు అందుబాటులో ఉంచాలంటే స్కాలర్‌షిప్స్, ఫీజు రీయింబర్స్‌మెంట్స్‌ను ప్రతి విద్యా సంవత్సరం ప్రారంభంలోనే విడుదల చేసే విధంగా శాశ్వతమైన నిధుల విడుదల వ్యవస్థను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు మాదాసు అఖిల్, జిల్లా కమిటీ సభ్యులు కేసుపాక సందీప్, ముదిగొండ ప్రశాంత్ , నాయకులు సాయి కిరణ్ , నూప రవికుమార్, సెనగవరపు సంజయ్, తదితరులు పాల్గొన్నారు.

# పాపన్న గౌడ్ ఆశయాలు, పోరాట స్ఫూర్తి నేటి తరానికి ఆదర్శం.





**సత్తుపల్లి ఆగస్టు 18 మీ వార్త టౌన్ రిపోర్టర్.**

సత్తుపల్లి మండలం గంగారం గ్రామంలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య పాపన్న గౌడ్ విగ్రహానికి పూలమాల వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా సండ్ర వెంకట వీరయ్య మాట్లాడుతూ.. సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ తెలంగాణ చరిత్రలో ధైర్యసాహసాలకు, స్వాభిమానానికి, సామాజిక సమానత్వానికి ప్రతీకగా నిలిచిన ప్రజా వీరుడని కొనియాడారు. సాధారణ కుటుంబం నుంచి ఎదిగిన పాపన్న గౌడ్ తన స్వశక్తితో ప్రజలను, అనుచరులను సమీకరించి బలమైన సైనిక శక్తిని నిర్మించుకుని అప్పటి మొఘల్ సామ్రాజ్య ఆధిపత్యాన్ని సవాలు చేశారని తెలిపారు. పేదలు, అణగారిన వర్గాలు, సామాజికంగా వెనుకబడిన ప్రజలకు అండగా నిలిచి, స్థానిక దోపిడీ, సామంత ఆధిపత్యానికి వ్యతిరేకంగా పాపన్న గౌడ్ పోరాడారని గుర్తుచేశారు. ప్రజల ఆత్మగౌరవం, స్వేచ్ఛ, సమానత్వం కోసం ఆయన చేసిన పోరాటం తెలంగాణ చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయిందన్నారు. ఖిలాషాపూర్, భువనగిరి, వరంగల్, తాటికొండ తదితర ప్రాంతాల్లో పాపన్న గౌడ్ తన ప్రభావాన్ని విస్తరించారని తెలిపారు. తాటికొండ కోటను కేంద్రంగా చేసుకుని తన సైనిక శక్తిని బలోపేతం చేసుకున్నారని పేర్కొన్నారు. కేవలం యోధుడిగా కాకుండా స్వతంత్ర పాలనకు ప్రయత్నించిన నాయకుడిగా సర్వాయి పాపన్న గౌడ్‌కు చరిత్రలో ప్రత్యేక స్థానం ఉందన్నారు. అణగారిన వర్గాల ఆత్మగౌరవం, సామాజిక సమానత్వం, స్వాభిమానం కోసం సర్వాయి పాపన్న గౌడ్ చూపిన పోరాట స్ఫూర్తి నేటి తరానికి ఆదర్శప్రాయమని సండ్ర వెంకట వీరయ్య అన్నారు. ఆయన ఆశయాలను స్ఫూర్తిగా తీసుకుని సమాజంలో సమానత్వం, సామాజిక న్యాయం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, గ్రామ పెద్దలు, పాపన్న గౌడ్ అభిమానులు తదితరులు పాల్గొని ఘన నివాళులర్పించారు.

# కామేపల్లి లో ఘనంగా సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి వేడుకలు

- పోరాట యోధునికి ఘన నివాళులు.
- బహుజన ఆత్మగౌరవ ప్రతీక పాపన్న గౌడ్.
- తెలంగాణ కల్లుగీత కార్మిక సంఘం మండల కార్యదర్శి మట్ట ఉప్పలయ్య, బంధం శ్రీను.

**కామేపల్లి ఆగస్టు 18 మీ వార్త ప్రతినిధి:**



బహుజన రాజ్యాధికార పోరాట యోధుడు, తెలంగాణ తొలి రాజు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 376 వ, జయంతి వేడుకలను మండల కేంద్రమైన కామేపల్లి లో మంగళవారం ఘనంగా నిర్వహించారు.వేడుకలను పురస్కరించుకొని పాపన్న గౌడ్ చిత్రపటానికి తెలంగాణ కల్లుగీత కార్మిక సంఘం మండల కార్యదర్శి మట్ట ఉప్పలయ్య, మండల సీనియర్ నాయకులు బంధం శ్రీను, బండి శ్రీను, దొంతు ఉపేందర్, జుజ్జురి సత్యనారాయణ పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ మొగులాయి దౌర్జన్యాలను ధైర్యంగా ఎదిరించి తెలంగాణ ప్రాంతాన్ని కాపాడిన మహనీయుడు పాపన్న గౌడ్ అన్నారు.పాపన్న గౌడ్ బహుజన ఆత్మగౌరవ ప్రతీక అని, బడుగు బలహీన వర్గాల హక్కుల కోసం రాజీలేని పోరాటం చేసిన వీరుడని కొనియాడారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏజెన్సీ ప్రాంతంలోని కల్లుగీత కార్మికులకు చేయూత పెన్షన్లు ఇవ్వాలని, కార్మికులను ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకోవాలని డిమాండ్ చేశారు. కల్లుగీత కార్మికుల పిల్లలకు చదువులకు అయ్యే ఖర్చును కూడా ప్రభుత్వమే భరించాలని కోరారు. ఘనంగా నిర్వహించిన ఈ జయంతి వేడుకల్లో తెలంగాణ కల్లుగీత కార్మిక సంఘం (కేజీ కేఎస్) నాయకులు డాక్టర్ పూజల శివ కృష్ణ, బండి వెంకటేశ్వర్లు, కేశగాని నాగయ్య, కేశ గాని శ్రీను, తాళ్లపల్లి అనంత రాములు, బంధం నరేష్, మహిళా సంఘం మండల నాయకురాలు మట్ట సరోజిని, సిఐటియు మండల కన్వీనర్ బాదావత్ శ్రీను, కెప్టెన్ బంజర మాజీ సర్పంచ్ జరపల రామ్ సింగ్ నాయక్, కామేపల్లి మాజీ సర్పంచ్ అజ్మీర రాందాస్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## లావుడియా రవికుమార్ కుటుంబాన్ని పరామర్శించి న రామ్ రెడ్డి గోపాల్ రెడ్డి.



**కామేపల్లి, ఆగస్టు 18 మీ వార్త ప్రతినిధి:** కామేపల్లి మండలం గోవింద్రాల గ్రామంలో మృతి చెందిన లావుడియా రవికుమార్ కుటుంబాన్ని తెలంగాణ రాష్ట్ర అగ్రికల్చర్ కమిషన్ సభ్యులు రామ్ రెడ్డి గోపాల్ రెడ్డి మంగళవారం పరామర్శించారు. రవికుమార్ మృతదేహంపై పూలమాలలు వేసి నివాళులర్పించారు. రవికుమార్ మృతి తీరని లోటు అని పేర్కొన్నారు. వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు.అండగా ఉంటామని అభయమించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి గింజల నరసింహారెడ్డి, మాజీ ఎంపీటీసీ నల్లమోతు లక్ష్మయ్య,గోవింద్రాల గ్రామ కమిటీ, గోవింద్రాల సర్పంచ్ బానోత్ కమలా దేవయ్య, ఉపసర్పంచ్ ఆలోత్ తారా శివ తదితరులు పాల్గొన్నారు.

# పీఎం శ్రీ కేంద్రీయ విద్యాలయం 2026--27 విద్యా సంవత్సరానికి సంబంధించి విద్యాలయ మేనేజ్మెంట్ కమిటీ సమావేశం లో పాల్గొన్న జిల్లా కలెక్టర్.

ఖమ్మం రూరల్ ఆగస్టు 18 మీ వార్త ఆర్ సి:

మంగళవారం ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని పోలేపల్లి షిరిడి సాయినాథ్ నగర్ లోని ఖమ్మం పీఎం కేంద్రీయ విద్యాలయం 2026--27 విద్యా సంవత్సరానికి సంబంధించి విద్యాలయ మేనేజ్మెంట్ కమిటీ(విఎంసి) సమావేశం జిల్లా కలెక్టర్, వియంసి చైర్మన్ దివాకర టీఎస్ అధ్యక్షతన నిర్వహించారు. విద్యాలయంలోని విద్యా ప్రమాణాలు, విద్యార్థుల పరీక్ష ఫలితాలు, ప్రవేశాల పరిస్థితి, సహపాఠ్య కార్యక్రమాలు, పీఎం కార్యక్రమాల అమలు, డిజిటల్ విద్య, మౌళిక వసతులు, విద్యార్థుల భద్రత, విద్యాలయ అభివృద్ధికి అవసరమైన కార్యచరణ, అభివృద్ధి పనులపై సమగ్రంగా సమీక్షించారు. విద్యార్థుల విద్యా ప్రగతిపై నిరంతర పర్యవేక్షణ ముందుగా విద్యాలయం లో గత విద్యా సంవత్సరంలో సాధించిన విద్యా ఫలితాలు, విద్యార్థుల ప్రగతి, సహ పాఠ్య కార్యక్రమాల్లో సాధించిన విజయాలపై అధికారులు, ఉపాధ్యాయుల నుంచి వివరాలను కలెక్టర్ తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూ, విద్యార్థుల విద్యా సామర్థ్యాలను నిరంతరం అంచనా వేస్తూ, వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని సూచించారు. విద్యార్థులలో కేవలం పుస్తక పరిజ్ఞానాన్ని పెంపొందించడం మాత్రమే కాకుండా, భవిష్యత్తులో ఉన్నత విద్య, పోటీ పరీక్షలు, ఉపాధి అవకాశాలను ఎదుర్కొనే విధంగా అవసరమైన నైపుణ్యాలను పెంపొందించేందుకు ఉపాధ్యాయులు కృషి చేయాలని కలెక్టర్ అన్నారు. 2026--27 విద్యా సంవత్సరంలో పీఎం శ్రీ కేంద్రీయ విద్యాలయంలో కొత్తగా మొత్తం 256 మంది విద్యార్థులకు ప్రవేశాలు కల్పించినట్లు సమావేశంలో అధికారులు వివరించారు. ఇందులో 1వ తరగతిలో 121 మంది విద్యార్థులకు ఆన్లైన్ ద్వారా ప్రవేశాలు కల్పించగా, కేవీఎస్ నిబంధనల ప్రకారం మరో 22 మంది విద్యార్థులకు ప్రవేశాలు కల్పించినట్లు వివరించారు. విద్యార్థుల ప్రవేశ ప్రక్రియలో పారదర్శకత,



నిబంధనల అమలు తప్పనిసరిగా ఉండాలని కలెక్టర్ సూచించారు. విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా తరగతి గదులు, ఫర్నిచర్, తాగునీరు, పారిశుద్ధ్యం, మరుగుదొడ్లు, విద్యుత్, డిజిటల్ పరికరాలు వంటి సౌకర్యాలు సమృద్ధిగా ఉండేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. డిజిటల్ విద్యకు ప్రాధాన్యత విద్యాలయంలో డిజిటల్ విద్యకు అందుబాటులో పాఠశాలలో 55 కంప్యూటర్లు, హైస్పీడ్ బ్రాడ్బ్యాండ్, వై--ఫై కనెక్టివిటీ, 25 ఈ--క్లాస్రూమ్లు ఇంటరాక్టివ్ బోర్డు ప్యానెల్స్ అందుబాటులో ఉన్నాయని అధికారులు వివరించారు. సీనియర్, జూనియర్ కంప్యూటర్ ల్యాబ్లను విద్యార్థుల అవసరాలకు అనుగుణంగా మరింత సమర్థవంతంగా వినియోగించాలని కలెక్టర్ సూచించారు. సాంకేతిక పరిజ్ఞానాన్ని విద్యార్థుల అభ్యసనలో భాగం చేయాలని, డిజిటల్ వనరుల ద్వారా బోధనను మరింత ఆసక్తికరంగా, ప్రభావవంతంగా నిర్వహించాలని అన్నారు. క్రీడలకు ప్రత్యేక ప్రాధాన్యత విద్యాలయంలో సుమారు మూడు ఎకరాల విస్తీర్ణంలో విశాలమైన క్రీడా మైదానం ఉందని, బాస్కెట్బాల్, ఫుట్బాల్, హ్యాండ్బాల్, రెండు ఖో--ఖో కోర్టులు, కబడ్డీ కోర్టు వంటి సదుపాయాలు ఉన్నాయని అధికారులు వివరించారు. విద్యాలయ అవసరాలను సమీక్షించిన సందర్భంగా పలు అభివృద్ధి పనులను చేపట్టేందుకు ప్రతిపాదనలు సమావేశం చర్చించారు. విద్యాలయంలో



ప్రధాన సమస్యలుగా గుర్తించిన సమస్యలపై, విద్యార్థుల భద్రత విషయంలో ఎలాంటి రాజీ ఉండకూడదని కలెక్టర్ స్పష్టం చేశారు. పాఠశాల ఆవరణలో చెట్ల కొమ్మలను తొలగించడం, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడం, పాములు సంచరించే అవకాశం ఉన్న ప్రాంతాలను గుర్తించి ముందస్తు చర్యలు తీసుకోవాలని సూచించారు.

కోతి బెడద నివారణకు సంబంధిత శాఖల సమన్వయంతో చర్యలు చేపట్టాలని, విద్యార్థులు పాఠశాలకు రాకపోకలు సాగించే అప్రోచ్ రోడ్డును సురక్షితంగా మార్చేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని తెలిపారు. పాఠశాల పరిసరాలు పరిశుభ్రంగా, పచ్చదనంతో, ఆహ్లాదకరంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని, మొక్కల సంరక్షణకు ప్రాధాన్యత ఇవ్వాలని కలెక్టర్ పేర్కొన్నారు. విద్యార్థుల్లో పర్యావరణ పరిరక్షణపై అవగాహన కల్పించేందుకు పర్యావరణ కార్యక్రమాలను నిర్వహించాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో ప్రిన్సిపాల్స్ జి. విజయలక్ష్మి, వెంకటరమణ, డివైఎస్వో టి. సునీల్ రెడ్డి, ఆర్డబీ ఎస్ఈ యుగంధర్, డి. నవీన్ కుమార్, మెడికల్ ఆఫీసర్ యం. మహేందర్ రెడ్డి, పెరెంట్స్ మెంబర్ యం.అనిత, అధికారులు ఉపాధ్యాయులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మూడో రోజూ మన గాలే..
# భారత్ గుప్పిట్లోకి తొలి టెస్టు

**ఫస్ట్ ఇన్నింగ్స్లో లంక 284 ఆలౌట్**
**సుతార్, జడేజా స్పిన్కు కుదేలు**

**గాలె:** శ్రీలంక గడ్డపై స్పిన్నర్లు విజృంభించడంతో తొలి టెస్టులో భారత్ పట్టు బిగించింది. తొలి ఇన్నింగ్స్లో 462 పరుగుల భారీ స్కోరు చేసిన టీమిండియా.. మూడో రోజు, సోమవారం ఫస్ట్ ఇన్నింగ్స్లో ఆతిథ్య జట్టును 79.4 ఓవర్లలో 284 రన్స్కే కుప్పకూల్చింది. మానవ్ సుతార్ (4/76), రవీంద్ర జడేజా (3/57) స్పిన్ మాయకు లంక కుదేలైంది. 90 పరుగులకే 5 వికెట్లు కోల్పోయి పీకల్లోతు కష్టాల్లో పడ్డ లంకను సోనల్ దినుషా (168 బంతుల్లో 4 ఫోర్లు, 2 సిక్స్లతో 100) కెరీర్ తొలి శతకానికి తోడు నిరోషన్ డిక్వెలా (115 బంతుల్లో 7 ఫోర్లతో 80) ఆరో వికెట్కు 146 రన్స్ జోడించి ఆ జట్టు గౌరవప్రదమైన స్కోరు చేయడంలో కీలకపాత్ర పోషించారు. కాగా తొలి ఇన్నింగ్స్లో భారత్కు 178 రన్స్ ఆధిక్యం దక్కగా నాలుగో రోజు గిల్ సేన వేగంగా ఆడి ప్రత్యర్థి ఎదుట భారీ లక్ష్యాన్ని నిర్దేశిస్తే గాలె మన చేతికి చిక్కినట్టే!

**టాపార్డర్ టపటప**

మూడో రోజు తొలి నాలుగు బంతుల్లోనే భారత ఇన్నింగ్స్కు తెరదించిన లంకకు ఆ ఆనందం ఎంతోసేపు దక్కలేదు. ఆఫ్సైడ్కు ఆవలగా సిరాజ్ వేసిన తొలి ఓవర్ రెండో బంతిని వెంటాడబోయిన నిషాన్ (0) ఫస్ట్ స్లిప్లో పడిక్కల్కు క్యాచ్ ఇవ్వడంతో లంక పరుగుల ఖాతా తెరవకుండానే వికెట్ కోల్పోయింది. 8వ ఓవర్లోనే తనకు బంతిని అందించిన కెప్టెన్ గిల్ నమ్మకాన్ని నిలబెడుతూ.. సుతార్ ఫస్ట్ బాల్కే చందిమల్ (4)ను బోల్తా కొట్టించాడు. ఆరు ఫోర్లు కొట్టి జోరు మీద కనిపించిన ఉదార (27) డ్రింక్స్ బ్రేక్ తర్వాత సుతార్ బౌలింగ్లో బ్యాక్వర్డ్ పాయింట్లో జైస్వాల్కు క్యాచ్ ఇచ్చాడు. కమిందు మెండిస్(14).. కుల్దీప్ బౌలింగ్లో బంతిని లెగ్సైడ్ దిశగా డ్రైవ్ చేయగా ఎక్స్ట్రా కవర్స్ వద్ద ఉన్న కెప్టెన్ గిల్ పక్కకు డైవ్ చేస్తూ సూపర్ క్యాచ్ పట్టడంతో అతడి కథ ముగిసింది. లంచ్కు రెండు ఓవర్ల ముందు జడేజా బౌలింగ్లో కెప్టెన్ ధనంజయ (21) ఇచ్చిన క్యాచ్ను స్లిప్స్లో రాహుల్ అందుకోవడంతో ఆతిథ్య జట్టు 90/5తో నిలిచింది.

**ఆదుకున్న దినుషా, డిక్వెలా**





తొలి సెషన్లో భారత్ సంపూర్ణ ఆధిపత్యం ప్రదర్శించగా రెండో సెషన్ మాత్రం లంకదే. మూడేండ్ల తర్వాత జట్టులోకి వచ్చిన డిక్వెలా.. దినుషాతో కలిసి స్ఫూర్తిధాయక ఇన్నింగ్స్ ఆడాడు. ఈ ఇద్దరూ అనవసరపు షాట్ల జోలికి పోకుండా జోరుమీదున్న టీమిండియా స్పిన్నర్లను సమర్థవంతంగా నిలువరించారు. వీరిని బుట్టలో వేసుకునేందుకు భారత్ పలుమార్లు ప్రయత్నించి విఫలమైంది. రెండు రివ్యూలనూ వేస్ట్ చేసుకుంది. స్పిన్ను ఎదుర్కునేందుకు ఎక్కువశాతం స్వీప్ షాట్ల ద్వారా ఈ ద్వయం పరుగులు రాబట్టింది. 20 పరుగుల వ్యక్తిగత స్కోరు వద్ద రాహుల్ క్యాచ్ మిస్ చేయడంతో బతికిపోయిన డిక్వెలా.. 67 బంతుల్లో అర్ధశతకాన్ని పూర్తిచేసుకున్నాడు. దినుషా కాస్త నెమ్మదిగా ఆడినా ప్రత్యర్థికి ఏమాత్రం అవకాశమివ్వలేదు. రెండో సెషన్లో ఈ జోడీ 29 ఓవర్లు ఆడి సుమారు 4 రన్రేట్తో 116 రన్స్ జోడించడం గమనార్హం. అయితే ఫైనల్ సెషన్ మొదలయ్యాక తన మూడో ఓవర్లో ప్రసిద్ధ్.. డిక్వెలాను ఔట్ చేసి ఈ జోడీని విడదీసి భారత్కు బ్రేక్నిచ్చాడు. ఆరో వికెట్కు ఈ జోడీ 146 రన్స్ జతచేసింది.

**తోకను కట్ చేసి..**

డిక్వెలా నిష్క్రమించే సమయానికి 80ల్లోకి వచ్చిన దినుషా.. లోయరార్డర్ అండతో తన తొలి టెస్టు శతకాన్ని అందుకున్నా.. జడేజా, సుతార్ మరోసారి మాయ చేసి 300లోపే జట్టును నిలువరించారు. నువంత (2)ను ఔట్ చేసి జడేజా తన టెస్టు కెరీర్లో 350వ వికెట్ను ఖాతాలో వేసుకున్నాడు. ప్రభాత్ (10) సాయంతో దినుషా శతకం పూర్తైంది. కానీ తర్వాతి బంతికే అతడు జడేజా బౌలింగ్లో వికెట్ల ముందు దొరికిపోయాడు. లాహిరు కుమార (10)ను సుతార్ ఔట్ చేయడంతో లంక ఇన్నింగ్స్కు తెరపడింది. మూడో రోజు మరో 15 ఓవర్లు మిగిలున్నా వాతావరణం అనుకూలించడకపోవడంతో అంపైర్లు ఆటను నిలిపేశారు.

**సంక్షిప్త స్కోర్లు**

భారత్: తొలి ఇన్నింగ్స్ 116.4 ఓవర్లలో 462 ఆలౌట్ (పడిక్కల్ 167, జురెల్ 51, ప్రభాత్ 4/109, నువంత 3/175)

శ్రీలంక: తొలి ఇన్నింగ్స్ 79.4 ఓవర్లలో 284 ఆలౌట్ (దినుషా 100, డిక్వెలా 80, సుతార్ 4/76, జడేజా 3/57)4

టెస్టుల్లో 4000 పరుగులు చేసి 350 వికెట్లు తీసిన నాలుగో క్రికెటర్ జడేజా. కపిల్ దేవ్, ఇయాన్ బోథమ్, వెటోరి ముందున్నారు.

## కేసీఆర్ చేసినదే అసలైన సోషల్ జస్టిస్ దాస్యం వినయ్ భాస్కర్, చల్లా ధర్మారెడ్డి

**హనుమకొండ :** మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ చేసినదే అసలైన సోషల్ జస్టిస్ అని బీఆర్ఎస్ హనుమకొండ జిల్లా అధ్యక్షుడు, మాజీ చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్ అన్నారు. సోమవారం హనుమకొండలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డితో కలిసి ఆయన విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వినయ్ భాస్కర్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం 420 హామీలు, ఆరు గ్యారంటీల పేరుతో ప్రజలను మోసం చేసి అధికారంలోకి వచ్చిందని ఆరోపించారు. తెలంగాణ ప్రజల 60 ఏళ్ల కలను కేసీఆర్ సాకారం చేశారని, దళితబంధు, కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ వంటి పథకాలతో పేద, బడుగు, బలహీన వర్గాలను ఆదుకున్నారని వినయ్ భాస్కర్ పేర్కొన్నారు. బీసీ, మైనారిటీల కోసం గురుకుల పాఠశాలలు ఏర్పాటు చేసి విద్యకు ప్రాధాన్యం ఇచ్చారని అన్నారు. తొలి డిప్యూటీ సీఎంగా దళిత నేతకు, తొలి స్పీకర్గా బీసీ నేతకు అవకాశం కల్పించడంతో పాటు అన్ని వర్గాలకు రాజకీయ ప్రాతినిధ్యం కల్పించిన ఘనత కేసీఆర్దేనని తెలిపారు. అయితే రేవంత్రెడ్డి పాలనలో సోషల్ జస్టిస్ ఎక్కడా కనిపించడం లేదని విమర్శించారు. మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్రెడ్డి పరకాల పర్యటనపై తీవ్రస్థాయిలో విమర్శలు చేశారు. సీఎం పర్యటనతో పరకాలకు ఒరిగిందేమీ లేదని, రైతులకు యూరియా అందించడం, నియోజకవర్గానికి సాగునీరు తీసుకురావడం వంటి సమస్యలపై ముఖ్యమంత్రి మాట్లాడలేదని ఆరోపించారు. బీఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి పనులకు రంగులు వేసి కాంగ్రెస్ ప్రభుత్వం తామే చేసినట్లుగా ప్రచారం చేసుకుంటోందని అన్నారు. టెక్స్టైల్ పార్కు, వంద పడకల ఆసుపత్రి వంటి అభివృద్ధి పనులను బీఆర్ఎస్ హయాంలోనే తీసుకొచ్చామని, గత మూడేళ్లలో పరకాలలో ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్రెడ్డి చేసిన అభివృద్ధి ఏమిటో చెప్పాలని డిమాండ్ చేశారు. కేసీఆర్ కుటుంబంపై సీఎం రేవంత్రెడ్డి చేసిన వ్యాఖ్యలను చల్లా ధర్మారెడ్డి తప్పుబట్టారు. రాజకీయ విమర్శలు చేయడంలో హద్దులు పాటించాలని, కుటుంబాల జోలికి వెళ్లడం సరికాదని హితవు పలికారు. కేసీఆర్ వంద జన్మలు ఎత్తినా ఆయనను ఏమీ చేయలేరని, ఆయన చేసిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల ఆనవాళ్లను కూడా చెరపలేరని అన్నారు. అక్కంపేట గ్రామం ఇప్పటికీ రెవెన్యూ గ్రామంగా మారిందా లేదా అనే విషయాన్ని స్థానిక ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్రెడ్డి స్పష్టం చేయాలని డిమాండ్ చేశారు.

## కల్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకాలకు తూట్లు పొడిచే కుట్ర

**నరదాసు లక్ష్మణ్రావు**

**కరీంనగర్** కల్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకాలకు చట్టబద్ధత లేకుండా చేసేందుకు ప్రభుత్వం కుట్ర చేస్తోందని మాజీ ఎమ్మెల్సీ నరదాసు లక్ష్మణ్రావు ఆరోపించారు. తులం బంగారం ఇస్తామని హామీ ఇచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఆ హామీని అమలు చేయలేక పథకాలపై హైకోర్టులో కేసులు వేయించి స్టే వచ్చేలా చేసిందని విమర్శించారు. బీఆర్ఎస్ రాష్ట్ర పిలుపు మేరకు, మాజీ మంత్రి గంగుల కమలాకర్ ఆదేశాలతో నగర బీఆర్ఎస్ అధ్యక్షుడు చల్ల హరిశంకర్ ఆధ్వర్యంలో తెలంగాణ చౌక్లో నిరసన దీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా నరదాసు లక్ష్మణ్రావు, చల్ల హరిశంకర్ తదితరులు ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. కల్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకాలకు చట్టబద్ధత కల్పిస్తూ రానున్న అసెంబ్లీ సమావేశాల్లో ప్రత్యేక బిల్లు ప్రవేశపెట్టాలని వారు డిమాండ్ చేశారు. ప్రభుత్వం స్పందించకపోతే రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన చేపడతామని హెచ్చరించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, కార్పొరేటర్లు, కార్యకర్తలు, మహిళా శ్రేణులు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులకు శంకుస్థాపన

**కరీంనగర్ :** నగరంలో మౌలిక వసతుల అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తున్నామని మేయర్ కొలగాని శ్రీనివాస్ తెలిపారు. 3వ డివిజన్ విద్యారణ్యపురిలో మున్సిపల్ సాధారణ నిధులతో చేపట్టనున్న డ్రైనేజీ పనులకు, 23వ డివిజన్ బాలాజీనగర్లో సీసీ రోడ్డు, డ్రైనేజీ పనులకు మేయర్ శంకుస్థాపన చేశారు. ప్రజల అవసరాలకు అనుగుణంగా పనులను ప్రాధాన్యత క్రమంలో చేపట్టి, నాణ్యతతో త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. నగరంలోని ప్రతి డివిజన్లో రహదారులు, డ్రైనేజీ, పారిశుధ్య సౌకర్యాల మెరుగుదలే లక్ష్యమని పేర్కొన్నారు. కార్యక్రమంలో చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం, కార్పొరేటర్లు సాదినేని లావణ్య మునిందర్, గుమ్మడి రాజ్కుమార్, గ్రంథాలయ సంస్థ చైర్మన్ సత్తు మల్లేశం, వరాల నర్సింగం, మున్సిపల్ అధికారులు, నాయకులు, ప్రజాప్రతినిధులు, కాలనీవాసులు పాల్గొన్నారు.

## సంతలో మూత్రశాలలు, మరుగుదొడ్లు నిర్మించాలి

**అధికారులకు బీజేపీ వినతి..**

**తాండూర్** మండల కేంద్రంలోని బుధవారం కూరగాయల సంత వద్ద ప్రజల సౌకర్యార్థం మూత్రశాలలు, మరుగుదొడ్లు నిర్మించాలని కోరుతూ భారతీయ జనతా పార్టీ తాండూర్ మండల శాఖ ఆధ్వర్యంలో సోమవారం మండల అభివృద్ధి అధికారి, మండల తహసీల్దార్ లకు వినతిపత్రం అందజేశారు. ప్రతి వారం నిర్వహించే బుధవారం కూరగాయల సంతకు తాండూర్ మండలంతో పాటు చుట్టుపక్కల మండలాల నుంచి కూడా పెద్ద సంఖ్యలో ప్రజలు కూరగాయల కొనుగోలు, విక్రయాల కోసం వస్తుంటారని బీజేపీ నాయకులు తెలిపారు. ముఖ్యంగా మహిళలు, వృద్ధులు, చిన్నారులు మూత్రశాలలు, మరుగుదొడ్లు లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. మహిళల ఆత్మగౌరవాన్ని కాపాడాల్సిన బాధ్యత పాలకులు, అధికారులపై ఉందని, ప్రజల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని సంత ప్రాంగణంలో తక్షణమే పబ్లిక్ టాయిలెట్లను నిర్మించాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా శనివారం కూరగాయల సంత వద్ద ఇప్పటికే నిర్మిస్తున్న మూత్రశాలలు, మరుగుదొడ్ల పనులను త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని కోరారు. సమస్యను అధికారులు వెంటనే పరిష్కరించాలని, లేకపోతే బీజేపీ ఆధ్వర్యంలో నిరాహార దీక్ష చేపట్టేందుకు సిద్ధంగా ఉన్నామని నాయకులు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు దూడపాక భరత్ కుమార్, బీజేపీ ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షుడు చిలుముల శ్రీకృష్ణదేవరాయలు, సీనియర్ నాయకులు పులగం తిరుపతి, యంగార్ తుకారం, జిల్లా కార్యవర్గ సభ్యుడు సిద్ధం మల్లేష్, మండల ప్రధాన కార్యదర్శి పుట్ట కుమార్, సోషల్ మీడియా కన్వీనర్ కామెర మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## కళ్యాణ లక్ష్మి రద్దు కై కాంగ్రెస్ కుట్ర.

**కొడిమ్యాల :** జగిత్యాల జిల్లా చొప్పదండి నియోజకవర్గం లోని కొడిమ్యాల మండలంలో సోమవారం రోజున చొప్పదండి మాజీ శాసనసభ్యులు సుంకే రవిశంకర్ కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్, పథకాలను తొలగించే కుట్రలను మానుకోవాలని కొడిమ్యాల మండల తహసిల్దార్ నరేష్ కు వినతి పత్రం అందజేశారు.. ×అనంతరం పాత్రికేయులతో మాట్లాడుతూ.. కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ లపై × హైకోర్టు గడువు ఇచ్చిన ప్రభుత్వం ఎందుకు కౌంటర్ దాఖలు చేయలేదన్నారు..×× కోర్టు సాకులతో ఎత్తివేతకు ప్లాన్ చేస్తున్న కాంగ్రెస్ సర్కార్ కు మహిళలే కర్రు కాల్చి వాత పెట్టే రోజులు రానున్నాయని జోష్యం చెప్పారు..× 2014 వ సంవత్సరంలో తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రివర్యులు కల్వకుంట్ల చంద్రశేఖర రావు మానవీయ కోణంలో భారతదేశంలో ఎక్కడా లేని విధంగా పేదింటి ఆడబిడ్డల తల్లిదండ్రులకు ఆడపిల్ల పెళ్లిభారం కాకూడదని మేనమామ గా కళ్యాణ లక్ష్మి షాది ముబారక్ లను ప్రవేశపెట్టిన ఘనత కెసిఆర్ కే దక్కుతుందన్నారు. కెసిఆర్ గారి నాయకత్వంలో దాదాపు 13 లక్షల మందికి కల్యాణ లక్ష్మి షాదీ ముబారక్ లు అందజేసి చరిత్రలో నిలిచారన్నారు తులం బంగారం ఇవ్వవలసి వస్తుందని కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాలను తీసేసే కుట్ర కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తుంది అన్నారు ఇప్పటికైనా పథకాలపై నిర్లక్ష్యం వీడి పెండింగ్ లో ఉన్న కల్యాణ లక్ష్మి షాదీ ముబారక్ లను పేదింటి ఆడబిడ్డలకు అందించాలని అన్నారు హైకోర్టు సాకుతో కళ్యాణ లక్ష్మి షాది ముబారక్ పథకాలను ఎత్తివేతకు కాంగ్రెస్ ప్రభుత్వం ప్లాన్ చేస్తుందన్నారు హైకోర్టు గడువు ఇచ్చినా కూడా కౌంటర్ దాఖలు చేయని అసమర్థ కాంగ్రెస్ ప్రభుత్వం పై నిప్పులు చెరిగారు.

## ఘనంగా నాగుల పంచమి

**తాండూర్** నాగుల పంచమి పర్వదినాన్ని పురస్కరించుకుని ఐబీ తాండూర్లో భక్తులు భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. సోమవారం ఉదయం నుంచే మహిళలు, భక్తులు పెద్ద సంఖ్యలో పుట్టల వద్దకు చేరుకున్నారు. పుట్టలకు పసుపు, కుంకుమలతో పూజలు చేసి, నాగదేవతకు పాలు పోశారు. కుటుంబ సభ్యులు సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని నాగదేవతను ప్రార్థించారు. కొందరు భక్తులు తమ మొక్కులు చెల్లించుకున్నారు. నాగుల పంచమి సందర్భంగా పుట్టల వద్ద భక్తుల సందడి నెలకొంది. సంప్రదాయబద్ధంగా పూజలు నిర్వహించి, భక్తులు తీర్థప్రసాదాలు స్వీకరించారు. నాగుల పంచమి రోజున నాగదేవతను పూజించడం ఆనవాయితీగా వస్తుందని భక్తులు తెలిపారు. పండుగ సందర్భంగా ఐబీ తాండూర్లో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది.

## పోలీసుల కారులో గంజాయి అంతా అబద్ధం

**ఒంగోలు** దర్శి నియోజకవర్గ పరిధిలో పోలీసు వాహనంలో గంజాయి లభ్యమైందన్న వార్తలపై దర్శి డిఎస్పి బాలమురళీకృష్ణ స్పందించారు. అంతా అబద్ధమని అన్నారు. సంతనూతలపాడు మరియు మల్లవరం ఎస్ఐలు సాయంత్రం వేళ ప్రయాణిస్తుండగా, ధర్మవరం దాటిన తర్వాత రోడ్డు పక్కన ఒక వ్యక్తి టూ వీలర్తో అనుమానాస్పదంగా కనిపించాడు. పోలీసులను చూసి ఆ వ్యక్తి తన వద్ద ఉన్న ఒక మూటను రోడ్డుపైనే వదిలేసి ద్విచక్రవాహనంపై పరారయ్యాడు. పోలీసులు కారు దిగి చూడగా ఆ మూటలో సుమారు 2 కేజీల గంజాయి, ఒక మందు బాటిల్ ఉన్నాయి. గంజాయితో పారిపోతున్న వ్యక్తిని వెంటాడే క్రమంలో పోలీసులు తమ కారు వేగం పెంచారు. ఈ క్రమంలో ఎదురుగా వచ్చిన ఒక బైక్ను తప్పించబోయి, కారు ఒక ఆటోను బలంగా ఢీకొట్టింది. ఆటోలో ఉన్న నలుగురికి స్వల్ప గాయాలయ్యాయి. ప్రమాదం జరిగిన వెంటనే ఎస్ఐలు క్షతగాత్రుల ప్రాణరక్షణకు ప్రాధాన్యతనిచ్చారు. 108 అంబులెన్స్కు సమాచారం అందించి, ప్రైవేటు వాహనంలో గాయపడిన వారిని ఆసుపత్రికి తరలించారు. తీవ్ర గాయాలైన ఒక మహిళను మెరుగైన వైద్యం కోసం ఒంగోలు రిఫర్ చేశారు. “ఈ ఘటనలో పోలీసులకు గంజాయి విక్రయాలతో ఎలాంటి సంబంధం లేదు. నేరస్థుడిని పట్టుకునే క్రమంలోనే వేగంగా వెళ్లడం వల్ల దురదృష్టవశాత్తు ఆటోను ఢీకొనడం జరిగింది. పారిపోయిన వ్యక్తిపై కేసు నమోదు చేసి సమగ్ర విచారణ జరుపుతామని వెల్లడించారు.

# అలా చేస్తే కెరీర్ వేరేలా ఉండేది



'డాక్టర్ కావాలనుకొని యాక్టర్ అయ్యాను' అని చాలామంది హీరోయిన్లు చెబుతుంటారు. సాయిపల్లవి, శ్రీలీల లాంటి హీరోయిన్లయితే.. డాక్టర్ చదివి కూడా యాక్టర్లయిపోయారు. మలయాళ మందారం ఐశ్వర్య లక్ష్మి కూడా వారి దారిలోనే డాక్టర్ చదివి యాక్టరై విజయాలను అందుకుంటున్నది. ఇటీవల ఓ ఇంటర్వ్యూలో ఆమె మాట్లాడుతూ 'అనుకున్నది జరక్కపోవడమే జీవితం. నన్ను డాక్టర్‌గా చూడాలని మా అమ్మానాన్నల కోరిక. నేను కూడా కష్టపడి హౌస్ సర్జన్ చేశాను. ప్రాక్టీస్ మొదలుపెడితే నా కెరీర్ వేరేలా ఉండేదేమో. కానీ నేను అనుకోకుండా మోడలింగ్ వైపు మళ్లాను. తర్వాత సినిమా పిలిచింది. తొలినాళ్లలో అమ్మానాన్నకు నా ప్రవర్తన మింగుడు పడలేదు. విజయాలు రావడం, నా నటనను అంతా మెచ్చుకోవడం.. ఇవన్నీ చూసి వాళ్లు కూడా సైలెంట్ అయిపోయారు' అంటూ ఐశ్వర్య లక్ష్మి చెప్పుకొచ్చింది. సాయిదుర్గతేజ్‌కు జోడీగా ఆమె నటించిన 'సంబరాల ఏటిగట్టు' సినిమా త్వరలోనే విడుదల కానున్నది.





# యథార్థ సంఘటనలతో..!

సామ్రాట్, డీమోన్ పవన్, లిఖిత ప్రధాన పాత్రల్లో నటిస్తున్న చిత్రం 'సాం3'. కృష్ణమాయ దర్శకత్వంలో వి.విజయ నిర్మిస్తున్నారు. త్వరలో విడుదలకానుంది.. ఆదివారం టీజర్‌ను రిలీజ్ చేశారు. యథార్థ సంఘటనల ఆధారంగా సరికొత్త కాన్సెప్ట్‌తో ఈ చిత్రాన్ని తెరకెక్కించామని దర్శకుడు తెలిపారు. ఈ సినిమాలో తాను త్రివిక్రమరాజు అనే వైవిధ్యమైన పాత్రలో కనిపిస్తానని హీరో సామ్రాట్ తెలిపారు. భారీ స్థాయిలో విడుదలకు సన్నాహాలు చేస్తున్నామని నిర్మాత పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు బిగ్‌బాస్ సెలబ్రిటీలు పాల్గొన్నారు. ఈ చిత్రానికి సంగీతం: సాయికార్తీక్, దర్శకత్వం: కృష్ణమాయ.

# నాన్‌స్టాప్‌గా 'రాపో23'

హీరో రామ్ పోతినేని స్వీయ దర్శకత్వంలో నటిస్తున్న తాజా చిత్రం శరవేగంగా చిత్రీకరణ జరుపుకుంటున్నది. 'రాపో23' వర్కింగ్ టైటిల్‌తో సైకలాజికల్ యాక్షన్ థ్రిల్లర్‌గా ఈ చిత్రాన్ని తెరకెక్కిస్తున్నారు. ఇటీవలే పుదుచ్చేరి శివార్లలో 24 గంటల పాటు నిర్విరామంగా ఈ సినిమా షూటింగ్‌ను జరిపారు. హీరోగా, దర్శకుడిగా ఈ సినిమా కోసం రామ్ ఎంతగానో శ్రమిస్తున్నారని, ప్రతి అంశాన్ని జాగ్రత్తగా పర్యవేక్షిస్తున్నారని యూనిట్ వర్గాలు తెలిపాయి. 'పుదుచ్చేరిలో వేసిన భారీ సెట్‌లో తొమ్మిది రోజుల పాటు షూటింగ్ జరిపాం. ఇటీవల వర్షాల కారణంగా షెడ్యూల్‌కు బ్రేక్‌పడింది. త్వరలో మళ్లీ షూటింగ్‌ను మొదలుపెడతాం' అని మేకర్స్ తెలిపారు. ఈ చిత్రానికి సంగీతం: సామ్ సీఎస్, నిర్మాత:కృష్ణ పోతినేని.






# నవంబర్‌లో యాక్షన్ షురూ?

అల్లు అర్జున్‌తో లోకేష్ కనకరాజ్ సినిమా ప్రకటన వెలువడిన నాటి నుంచి అభిమానులు ఈ పాన్ ఇండియా ప్రాజెక్ట్ అప్‌డేట్స్ కోసం ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. 'పుష్ప' ఫ్రాంఛైజీ సినిమాలతో బన్నీ ఇమేజ్ తారాస్థాయికి చేరింది. మరోవైపు యాక్షన్, మాఫియా కథాంశాలతో వరుస హిట్స్ అందిస్తూ సరికొత్త ట్రెండ్ క్రియేట్ చేశారు దర్శకుడు లోకేష్ కనకరాజ్. దాంతో వీరిద్దరి కాంబినేషన్ సినిమాపై అంచనాలు ఆకాశాన్నంటుతున్నాయి. ఈ సినిమా కోసం లోకేష్ కనకరాజ్ తన పంథాకు భిన్నంగా వినూత్న కథాంశాన్ని సిద్ధం చేస్తున్నారని, పౌరాణిక..ఫాంటసీ అంశాలు కలబోసిన కథ ఇదని వార్తలొస్తున్నాయి. ప్రస్తుతం పూర్వ నిర్మాణ పనుల్లో ఉన్న ఈ సినిమా నవంబర్‌లో సెట్స్‌మీదకు రానుందని తెలిసింది. బాలీవుడ్‌కి చెందిన ఓ అగ్ర హీరో ఈ సినిమాలో నటించనున్నారనే టాక్ కూడా వినిపిస్తున్నది.

# కాంబినేషన్ సెట్?



నాగచైతన్య హీరోగా నటించిన తాజా సినిమా 'వృషకర్మ'. నాగచైతన్య కెరీర్‌లోని ఈ 24వ చిత్రం డిసెంబరులో విడుదల కానుందట. 'వృషకర్మ' తర్వాత నాగచైతన్య హీరోగా నటించబోయే సినిమాకు క్లాక్స్, బోయపాటి శ్రీను, శివ నిర్వాణ, పీఎస్ మిత్రన్ వంటి దర్శకుల పేర్లు వినిపించినప్పటికీ ఎవరూ ఫైనలైజ్ కాలేదు. తాజాగా దర్శకుడు వెంకీ అట్లూరి పేరు తెరపైకి వచ్చింది. 'సార్, లక్కీభాస్కర్, విశ్వనాథ్ అండ్ సన్స్ '.. ఇలా వరుస హిట్ చిత్రాలతో దూసుకెళుతోన్న వెంకీ అట్లూరి డైరెక్షన్ లో నాగచైతన్య ఓ సినిమా చేయనున్నారనే టాక్ ఫిల్మ్‌నగర్ సర్కిల్స్‌లో వినిపిస్తోంది. ఒకవేళ ఇదే నిజమైతే.. నాగచైతన్య 25వ సినిమాకు దర్శకత్వం వహించే చాన్స్ వెంకీ అట్లూరికి లభించినట్లే. మరి.. ఈ కాంబినేషన్ సెట్ అవుతుందా? లెట్స్ వెయిట్ అండ్ సీ. ఈ సంగతి ఇలా ఉంచితే... నాగచైతన్యతో తాను ఎప్పుడో ఒక సినిమా చేయాల్సిందని, తన డైరెక్షన్ లో వచ్చిన కొన్ని సినిమాల కథలను నాగచైతన్యకు వినిపించానని, వివిధ కారణాల వల్ల సినిమా చేయడం కుదర్లేదని గతంలో ఓ ఇంటర్వ్యూలో వెంకీ అట్లూరి పేర్కొన్నారు.